ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

శనివారం 20, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




2వ పేజీలో...

## ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం 4 బృందాలు ఏర్పాటు

ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులపై సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్19, ప్రభాతవార్త



## ఆటో వాలా.. చాయ్ కా పైసా నై మిలా

గిరాకీలు లేక ఆర్థిక ఇబ్బందులు

అప్పులు చేసి కుటుంబ పోషణ

కిస్తీలు కట్టలేక నానా కష్టాలు

కుంటుపడుతున్న జీవితాలు



2 లో..

అశ్వాపురం, ప్రభాతవార్త

అక్కరవుంటే చాలు ఫోన్ చేస్తే ఎక్కడ ఉన్నా అయిదు నిమిషాల్లో అందుబాటులో ఉండే ఆటో కార్మికులు గిరాకీలు లేక,కిరాయి లు రాక ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబ పోషణ భారమై సతమతమై పోతున్నారు.పిల్లల చదువులు, ఆసుపత్రి ఖర్చులు,ఫైనాన్సు నెలవారీ కిస్తీలు కట్టలేక మానసికంగా కుంగిపోతున్నారు.పొద్దున లేచిన దగ్గరనుండి అడ్డాల దగ్గర పడిగాపులు కాస్తున్నారు. ఉచిత బస్సు పథకం రావటంతో, ప్రయాణికులు వాటినే ప్రయాణానికి ఎంచుకోవడంతో గిరాకీలు లేక కనీసం చాయి తాగటానికి కూడా పైసలు దొరకట్లేదని,

## అసలా.. నకిలీనా?



2 లో..

మావోయిస్టుల పేరిట విడుదలైన లేఖపై సర్వత్ర కలకలం

కొందరు భూస్వాములు వ్యాపారులు రాజకీయ నాయకులకు ఘాటైన హెచ్చరికలు..

ఆందోళనలో సదరు వ్యక్తులు

లేఖ పై ఆరా తీస్తున్న పోలీస్ ఇంటిలిజెన్సీ వర్గాలు..

చర్ల, సెప్టెంబర్ 19,(ప్రభాతవార్త)

మావోయిస్టు విప్లవోద్యమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న పాశివిక దాడులతో మావోయిస్టు పార్టీపై భూస్వామ్య పెత్తందారులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్ (బికే ఏఎస్ ఆర్) డివిజన్ కమిటి విప్లవ పేరుతో విడుదలైన లేఖ సంచలనం కలిగిస్తుంది. మావోల

## రెవెన్యూ అధికారుల.. అవినీతి లీలలు

అధికారులను సైతం బురిడీ కొట్టించిన ప్రబుద్ధులు

ఈ సర్వే భూమి మర్మమేమిటో..

ఒకే భూమికి ఓకే నెంబర్ తో అన్నదమ్ములకు రిజిస్ట్రేషన్ చేసిన వైనం

పాస్ పుస్తకాలు జారీ..

మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న తీరు...

రామలింగేశ్వరుని దారి భూమిని సైతం కబ్జా చేసిన ప్రబుద్ధులు

అక్రమంగా రైతుబంధు ఫసల్ బీమా క్లైమ్ చేస్తున్న వైనం.....

వ్యవహారంపై నోరేళ్ల పెట్టిన రెవిన్యూ యంత్రాంగం...

పట్టించుకోని ఉన్నతాధికారులు...



2వ పేజీలో...

చింతకాని, ప్రభాతవార్త

పది ఎకరాల భూమికి ఇరువురు అన్నదమ్ములు ఒకే భూమినీ ఒకే రిజిస్ట్రేషన్ నెంబర్తో తమపై నమోదు చేయించుకుని రెవెన్యూ రికార్డులను , సైతం తారుమారు చేసి అధికారులను బురిడీ కొట్టించి వక్రమార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని



2 లో..

## ప్రజలను పీడిస్తున్న.. జ్వరాలు

వణికిస్తున్న టైఫాయిడ్, డెంగ్యూ

అప్రమత్తమైన ప్రభుత్వ వైద్య, ఆరోగ్యశాఖ

పీహెచ్‌సీలో రోజుకు 120 మందికి పైగా వైద్యం

ఆరోగ్య ఉపకేంద్రాల్లో సైతం విస్తృత సేవలు

జూలూరుపాడు, ప్రభాతవార్త

తొలకరి సీజన్ ప్రారంభం నుంచి ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అధిక వర్షాల కారణంగా పల్లెలన్నీ చిత్తడిగా మారాయి. జనావాసాల మధ్య ఎక్కడ చూసినా మురుకు నీరు నిల్వ చేరుతోంది. యంత్రాంగం పారిశుధ్య చర్యలు చేపట్టడానికి సైతం రోజు కురుస్తున్న వర్షాలు ఆటంకంగా మారుతున్నాయి. పర్యవసానంగా సీజనల్ వ్యాధులతో పాటు టైఫాయిడ్, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయి. గత 20 రోజులుగా పల్లెల్లో ఎక్కడ చూసినా జ్వర పీడితులు ఎక్కువగా కనిపిస్తున్నారు.

వైద్యం కోసం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రైవేటు వైద్యులను జ్వర పీడితులు ఆశ్రయిస్తున్నారు. రోజుల తరబడి జ్వరాలు పట్టిపీడిస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. జ్వరం సోకిన చిన్న పిల్లలు సైతం అల్లాడుతున్నారు. పల్లెల్లో ఇంటికొకరు అనారోగ్యం పాలవుతుండడంతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో



# ప్రజలను పీడిస్తున్న జ్వరాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

కిటకిటలాడుతున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజుకు 120 నుంచి 150 మంది వరకు వివిధ గ్రామాల నుంచి జ్వరంతో బాధపడుతూ వైద్యం కోసం వస్తున్నారు. దీనిలో ఎక్కువ మంది సాధారణ జ్వరంతో బాధపడుతున్న వారే ఉన్నారు. వాగొడ్డుతండా, కాకర్ల, పడమట నర్సాపురం, మాధినేనిపేట, గోపాతండా పలు గ్రామాల్లో డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు సోకినట్లు గుర్తించారు. ప్రభుత్వ వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పీహెచ్సీతో పాటు పాపకొల్లు, అన్నారుపాడు, బేతాళపాడు, కొమ్ముగూడెం, పడమట నర్సాపురం, కాకర్ల, అనంతారం, గుండెపుడి, జూలూరుపాడు మొత్తం తొమ్మిది ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా ఆయా గ్రామాల్లో వైద్య సేవలను విస్తృతం చేశారు. సిహెచ్ఓ రామకృష్ణ పర్యవేక్షణలో హెల్త్ సూపర్వైజర్లు రత్నకుమార్, ప్రియదర్శిని, రాధిక, ఏఎన్ఎంలు ఇంటింటి సర్వేలు నిర్వహిస్తున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరిస్తున్నారు. ఈ పరీక్షల ద్వారా డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు సోకినట్లు గుర్తించిన రోగులకు ప్రత్యేక వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా జూలూరుపాడు మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, పడమట నర్సాపురంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. పల్లెల్లో వారం, పది రోజుల వరకు జ్వరాలు తగ్గకపోవడంతో కొందరు రోగులు నీరసించి పోతున్నారు. పారిశుద్ధ్యలోపం, దోమల వ్యాప్తి కారణంగానే ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారు.

**రోగులు అందరికీ వైద్యం అందేలా చర్యలు : ప్రభుత్వ వైద్యాధికారి వెంకటేశ్వర్లు**

భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులతోపాటు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు. రోగులందరికీ వైద్యం అందించేందుకు ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా గ్రామాల్లో సిబ్బంది సేవలు అందేలా చర్యలు తీసుకున్నాం. ఆసుపత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జనావాసాల మధ్య పారిశుద్ధ్యలోపం తలెత్తకుండా ప్రజలు కనీస జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తాగునీరు, ఆహారం కలుషితం కాకుండా మరింత జాగ్రత్తగా ఉండాలని ప్రజలను కోరారు.

# ఆటో వాలా... చాయ్ కా పైసా నై మిలా

**(మొదటి పేజీ తరువాయి..)**

వచ్చిన పైసలు రోజువారీ ఖర్చులకు సరిపోతున్నాయని వాపోతున్నారు.ముఖ్యంగా ఆటోల మీద ఆధారపడి,వాటి ద్వారా వచ్చే ఆదాయంతో జీవనం కొనసాగించే వారు ఎక్కువశాతం మధ్యతరగతి నిరుద్యోగ యువకులే కావటం విశేషం,తమ కుటుంబాల పోషణ కోసం ఒకరి క్రింద తలవంచక,ఆత్మగౌరవం తో బ్రతకటానికి స్వయం ఉపాధిగా ఈ రంగాన్ని ఎంచుకున్నారు.ఆత్మ గౌరవంతో తమ జీవితాలని,మెరుగుపరుచుకోవడానికి,తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించడానికి అప్పులు చేసి మరీ,ఫైనాన్సు సంస్థల వద్ద అధిక వడ్డీలకు రుణాలను పొంది ఆటో లను కొనుక్కొని జీవనయానం కొనసాగిస్తున్నారు. ఒడిదు దుకులతో,కష్టనష్టాలతో కొనసాగుతున్న వారి జీవితాలపై మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు ఊహించని విధంగా ఉచిత బస్సు పథకం వారిని కోలుకోలేని దెబ్బ తీసింది.ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పెట్టటం మంచిదే అయినా తమను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిందని,ఈ పథకంతో పాసింజర్లు ఆటోల దగ్గరికి రాకపోవటంతో, ఒకవేళ కొద్దిపాటి గిరాకీ దొరికినా డీజిల్ కు మాత్రమే సరిపోవటంతో దిక్కుతోచని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆటో లో అడ్డా మీద పెట్టుకొని ఒకరిద్దరు ప్రయాణికులను ఎక్కించు కొని మరొక ఇద్దరు దొరికితే బయలు దెరుదాం అని వేచిఉండేసరికి బస్సు రావటంతో వున్న ఇద్దరు దిగి ఆ బస్సును ఎక్కి వెళ్ళిపోతున్నారు. అడ్డా కాడికి పొద్దున వచ్చిన దగ్గరనుండి సాయంత్రం వరకు ఇదే పరిస్థితి ఉండటంతో జేబులో ఒక్క రూపాయి కూడా వేసుకొని ఇంటికి వెళ్ళే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పొరపాటున దురదృష్ట వశాత్తూ ఆటోల కు ఏమైనా ప్రమాదాలు జరిగితే ఆది మళ్ళీ రిపేరు చూపించే అప్పు చేసి తెచ్చిన ఆటోలకి నెల వచ్చేసరికి ఫైనాన్సు కంపెనీ లకు కిస్తీలు కట్టాలని కట్టని పక్షంలో వారు ఆటో గుంజుకెళ్తామని చెప్పటంతో అధిక వడ్డీలకు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద తెస్తున్నామని,అవీ కట్టటంకోసం వారాలకు పైసలు ఇచ్చే మైక్రో ఫైనాన్స్ వారి వద్ద తీసుకోవాల్సి వస్తుందని వడ్డీలకు వడ్డీలు కట్టలేక బ్రతుకు భారమై పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తెచ్చిన ఉచిత బస్సు పథకం మహిళలకు పెట్టిన ప్రభుత్వం తమను మరచిపోయినదని, ఎన్నికల హామీగా ఆటో కార్మికులకు 12000 రూపాయలు ఇస్తామని ప్రకటించారని,ఎన్నికలు అయిపోయి రెండు సంవత్సరాలు కావస్తుందని,ఇప్పటికి అతీ గతీ లేదని,ఇచ్చిన హామీ ప్రకారం రెండు సంవత్సరాల ఇస్తారా, ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని అశ్వాపురం మండలంలోని అడ్డాల వద్ద ఆటో యజమానులు ప్రభుత్వాన్ని కోరారు.

పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన ఎన్నికల తరువాతే ఎన్నికలు జరిగాయని,అక్కడి ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీ ప్రకారం 15000 రూపాయలు ఇస్తున్నారని.కానీ ఇక్కడ మాత్రం ఆటో కార్మికులు ఒకరున్నారన్న విషయమే మర్చిపోయినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని ,ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మమ్ముల్ని ఆదుకోవాలని,లేకపోతే ఆందోళన బాట తప్పదని హెచ్చరించారు.

# అసలా... నకిలీనా..?

**(మొదటి పేజీ తరువాయి..)**

మనుగడ సన్నగిల్లిందని విప్లవోద్యమంపై భూస్వామ్య పెత్తందారుల విధానాలు మళ్ళీ హెచ్చరిల్లుతున్నాయి. ఈ క్రమంలో పేదలు, సామాన్యులు, మధ్య తరగతి ప్రజలపై ఆయా వర్గాలు పెత్రేగి పోతున్నాయి. ప్రజలపై జరుగుతున్న ఈ దాడులను మావోయిస్టుపార్టీ చూస్తూ ఊరుకోదని, తీవ్ర హెచ్చరికలు చేసారు. భద్రాచలం చర్ల దుమ్ముగూడెం మండ లాల్లో కొందరు పెత్తందారులు ఈ పోకడలకు పాల్పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో రాజకీయ బ్రోకర్లతో కలిసి పెత్తందారులు, భూస్వాములు ఈ పైశాచిక చర్యలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. "ఖబడ్దార్" పెత్తందార్లలారా పద్దతి మార్చుకోండి, లేకుంటే ప్రజా కోర్టులో మీకు శిక్ష తప్పదని అన్నారు. ఏజన్సీ ప్రాంతంలోని బడాబాబులు భూ స్వాములు రాజకీయ నాయకులు తమ పద్దతులు మార్చుకోవాలని చర్లకు చెందిన ప్రముఖ ఇసుక కాంట్రాక్టర్ల వ్యవహారశైలిపైనా ఘాటైన హెచ్చరికలు చేసారు. భూ స్వాముల స్వాధీనంలో ఉన్న భూములను ఇకనైనా పేదలకు అప్పగించాలని లేకుంటే ఆ భూములను మా పార్టీ స్వాధీన పర్చుకొని పేదలకు పంచుతుందని హెచ్చరించారు. రాజకీయ నాయకులు మొదలు కొని కొందరు వ్యాపారులు, భూస్వాములు పోలీసులకు పూర్తి ఇన్ఫార్మర్లుగా మారిపోయారు. పోలీస్ వ్యవస్థతో పనిచేస్తూ మా పార్టీకి సహకరిస్తున్నట్లుగా మోసపూరిత మాటలు చెప్పి కొందరు ఇన్ఫార్మర్స్ మమ్ములను మాయ చేస్తున్నారు వారికి మా ప్రజా కోర్టులో మరణ శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నాము. ఖబడ్దార్ పోలీస్ ఇన్ఫార్మర్స్ అన్నారు. మరో ముందడుగు వేసి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని అనడంతో పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు అర్థం అవుతుంది.దీంతో ఇప్పటి వరకు గుట్టుగా మావోలకు ఇటు పోలీసులకు ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్న వారు సైతం ఆందోళనలో పడ్డారు. లేఖను బట్టి చూస్తే ఇన్ఫార్మర్ల వ్యవహారశైలి పై మావోలు నిశిత పరిశీలన చేసినట్లు తేటతెల్లం అవుతుంది ఇన్ఫార్మర్లకు వెన్నులో వణుకుపుట్టి అసలు మావోల లేఖ లేదా కావాలని ఎవరైన రాసారా అని కూపీలాగుతున్నారు.మావోల లేఖ అయితే ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని వారిలో ఆందోళన మొదలైంది. ఇన్ని మారాలని కోరారు. అడవులో ఖనిజ సంపదను ఎత్తుకెళ్ళేందుకు బ్రాహ్మణీయ ఫాసిస్టు, బాజాపా ప్రభుత్వంతో చేతులు కలుపుతూ మా పార్టీపై కుట్రలు పన్నుతున్నారు. గొల్లగుప్ప గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ పై జరిగిన అత్యాచారం పై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేసారు. పూసుగుప్పలో జరిగిన మారణాలపై కూడా న్యాయం చేయాలని అన్నారు. ఆపరేషన్ కగార్లో అమరులైన వారి త్యాగాల స్ఫూర్తితో ముందుకుసాగుదాం. ఆదివాసీలు, పార్టీ సభ్యులపై సాగుతున్న మారణకాం డకు బదులు తీర్చుకుంటాం. ప్రజలకోసం పని చేసే మావోయిస్టు పార్టీకి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యావంతులు, జర్నలి స్టులు, పౌర హక్కులు, మానవ హక్కుల సంఘాలు విప్లవోద్యమాలకు ఉద్యమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రజా యుద్ధం కొనసాగిద్దాంఅమరుల త్యాగాలను ఎత్తిపడదాం.విప్లవ పోరాటాలు కొనసాగిద్దామని విప్లవ పేరుతో విడుదలైన లేఖలో పేర్కొనిఉంది.కాగా ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న దాడులతో గత కొంతకాలంగా మునుగడే ప్రశ్నార్ధకంగా మారిన క్రమంలో స్తబ్దతగా ఉన్న మావోయిస్టు సరిహద్దు ప్రాంతాలలో ఎటువంటి అలజడులకు పాల్పడలేదు.తాజా వ్యాపారులు రాజకీయ నాయకులు భూస్వాములకు ఇసుక వ్యాపారులకు ఘాటైన హెచ్చరికల నేపద్యంలో ఈ ప్రాంతంలో మళ్ళీ అలజడి నెలకొంది.విప్లవ పేరుతో విడుదలైన లేఖ నిజమా కాదా అని కొందరు వ్యాపారులు రాజకీయ నాయకులు మావోల ఇన్ఫార్మర్ల ద్వారా ఆరాతీస్తున్నట్లు తెలిసింది.ఇప్పటికే లేఖ పై స్పష్టత వచ్చేందుకు పోలీసులు ఇంటిలిజెన్సీ వర్గాలు ఆరాతీస్తున్నాయి.ఒకటి రెండు రోజుల్లో మావోల లేఖపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని బావిస్తున్నారు.

# రెవెన్యూ అధికారుల అవినీతి లీలలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మూడు దశాబ్దాలుగా యమదర్జా అనుభవిస్తూ... వివరకు రామలింగేశ్వర స్వామి దారి భూమిని ఆధీన పరుచుకొని ఫెన్సింగ్ వేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు రైతాంగానికి అందజేస్తున్న రైతుబంధు రైతు బీమా పసల్ బీమా ఫసల్ యోజన పథకాలను యదేచ్చగా అనుభవిస్తూ రామలింగేశ్వర స్వామి దారి స్థలాన్ని కూడా ఆధీనంలో తీసుకొని సాగు చేసుకుంటున్న లోగుట్టు పెరుమాళ్ళకెరక అన్నట్టు ఉంది ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి...

వివరాలలోకి వెళ్తే.. మండల పరిధిలోని వందనం రెవెన్యూ పరిధిలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయానికి సమీపాన ఉన్న భూముల వ్యవహారం ఇప్పటికే వార్త దినపత్రిక కథనాలతో ప్రజల ముందు ఉంచింది.. ఈ క్రమంలోనే ఆయన ఆలయానికి వెళ్లే దారిని తమ ఆధీనంలో ఉంచుకొని కొన్నేళ్లుగా అనుభవిస్తున్న తీరుపై లోతైన విచారణ నిర్వహించిన క్రమంలో వెలుగు చూసినా పచ్చి నిజాలు విస్మయానికి గురిచేస్తున్నాయి. ఖాస్రా రికార్డులతో పాటు రెవెన్యూ యంత్రాంగం వద్ద ఉన్న రికార్డుల మేరకు ధరణి పోర్టల్ లో ఆన్లైన్ ప్రక్రియ కొనసాగిన క్రమంలో కూడా ఈ సర్వే నెంబరు భూమి వివరాల గుట్టు బయటపడకపోవడం నిజంగా ఆశ్చర్యకరమే. వందనం రెవెన్యూ పరిధిలోని 68/2, 69అ/2, 91అ/2, 92అ/3 94/ఇ సర్వే నెంబర్లలో ఉన్న పది ఎకరాల ఆరున్నర కుంటల భూమి నీ...ఇదే సర్వే నెంబర్లకు బై నెంబర్లు రికార్డులలో నమోదు చేసుకొని 1995 నుండి ఖమ్మం పట్టణానికి చెందిన ఓ వర్తకుని కుటుంబానికి చెందిన ఇరువురు అన్నదమ్ములకు క్రయం ద్వారా సంక్రమించింది... 1995 లోనే సాదాబైనామాలతో రిజిస్ట్రేషన్ అయింది... ఇందుకుగాను డాక్యుమెంట్ నెంబర్ 2339/95, 2775/95, 3282/95,1153/96 ఈ నంబర్లతో కూడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లను అదే కుటుంబానికి చెందిన ఇరువురు అన్నదమ్ముల పేరుపై వేరు వేరు ఖాతా నెంబర్లతో ఆ సర్వే నెంబర్లలో ఉన్న భూమి పది ఏకరాల ఆరున్నరకుంటల భూమి చొప్పున రికార్డుల్లో కొనసాగుతూ వస్తోంది.ఈ భూమికి సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు రైతు రుణమాఫీ కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రధానమంత్రి ఫసల్ యోజన పథకాల ద్వారా అందుతున్న నగదు తోడ్పాటు ఒకే భూమిపై ఇరువురు పొందుకోవడం జరుగుతున్నదని స్థానికులు బలమైన ఆధారాలను వెలుగులోకి తీసుకురావడం కొసమెరుపు.. ఆనాటి రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి యంత్రాంగం ద్వారా ఆర్థికంగా బలమైన ఈ భూమి యజమానులు రికార్డులను తమకు అనుకూలంగా సృష్టించుకోవడంలో సఫలమైనట్లు రికార్డుల పరంగా చూసిన క్రమంలో వెల్లడవుతున్న జగమెరిగిన సత్యం. అలాగే ఒక సర్వే నెంబరు భూమికి సంబంధించి కొనసాగుతున్న వివాదాలపై ధరణి పోర్టల్ లో ఆన్లైన్ రికార్డులను పొందుపరిచే క్రమంలో క్షేత్రస్థాయి పరిశీలన పర్యవేక్షణ నిర్వహించి యదార్థ రికార్డులను నమోదు చేసిన రెవెన్యూ యంత్రాంగం ఈ మతలబు పై దృష్టి సారించకపోవడం పై నిజంగా కళ్ళుండి గుడ్డితనమే అవుతుందనేది సుస్పష్టం. ఇప్పటివరకు వందనం గ్రామంలోని వివాదాస్పదం చేస్తున్న రామలింగేశ్వర స్వామి ఆలయ భూముల విషయమై రెవెన్యూ ,ఎండోమెంట్ యంత్రాంగం సర్వే మాటున కాలయాపన చేస్తున్న తీరు ఆక్షేపణీయంగా మారగా ప్రస్తుతం వెలుగు చూసిన ఈ అంశం రెవిన్యూ శాఖలోని ముసుగులను గత అధికారుల రుపాయికారి విధి నిర్వహణను చెప్పకనే చెబుతుంది. దేవునికే శఠగోపం పెట్టే దిశగా తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా వందనం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న రెవిన్యూ లీలలు మరోమారు చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి క్షేత్రస్థాయిలో రామలింగేశ్వర స్వామి భూములతో పాటు ఒకే రిజిస్ట్రేషన్ పై ఇరువురు యాజమాన్య హక్కులు అనుభవిస్తున్న అంశంపై లోతైన విచారణ నిర్వహించి బాధ్యులను శిక్షించడంతోపాటు ప్రభుత్వం నుండి పొందిన ఆర్థిక తోడ్పాటును రుణమాఫీలను తిరిగి తీసుకునేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


**తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ వివరణ**

రెవెన్యూ అధికారులు అవినీతి లీలలపై ఒకే రిజిస్ట్రేషన్ నెంబర్తో ఇద్దరు అన్నదమ్ములకు రిజిస్ట్రేషన్ చేశారని వార్త తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ను వివరణ కోరగా ఇట్టి విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని దీనిపై పూర్తిస్థాయి విచారించి తదుపరి చర్యలు తీసుకుంటానని తెలిపారు

# ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం 4 బృందాలు ఏర్పాటు

ఖమ్మం, సెప్టెంబర్19, ప్రభాతవార్త

సెప్టెంబర్ 26 లోగా ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపిఓ, డివైఎస్ఓ, డి.డబ్ల్యు.ఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సినియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు.ప్రతి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యూపెన్సి సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ శాఖ ఎన్.ఓ.సి., బ్లడ్ బ్యాంక్ లైసెన్సు, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికేట్, బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఎపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్సు, అంబులెన్స్ ఫిట్నెస్ రిజిస్ట్రేషన్, పిసిపిఎన్.డి.టి యాక్ట్ రిజిస్ట్రేషన్ వంటి అన్ని పత్రాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ఇన్ ఫ్రా, ఎక్విప్మెంట్, స్టాఫ్ వివరాలు, రాత్రిపూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, డ్రైనేజ్ వ్యవస్థ ఎలా ఉంది వంటి అన్ని అంశాలను



పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్విప్మెంట్ ఉందో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్ లను ముందే తయారు చేసుకుని తీసుకొని రావాలని అన్నారు. ఆసుపతులను తనిఖీ చేసి సమగ్ర వివరాలు పరిశీలించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించి తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్ట్ లో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డి.డబ్ల్యు.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం అన్నదాతలు కునుకు లేని వెతలు..!

**తెల్లవార్లు పడిగాపులు గాసినా నిరాసే మిగిలే...**
**కొణిజర్లలో యూరియా కోసం రైతులు నిరసన..!**
**రైతులందరికీ సరిపడా యూరియా అందేలా చర్యలు తీసుకుంటా**
**.. వ్యవసాయ అధికారి బాలాజి**

*కొణిజర్ల సెప్టెంబర్ 19ప్రభాత వార్త :*

దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు, తమ వ్యవసాయ పంటలకు సరిపడా యూరియా కోసం సొసైటీ కార్యాలయాల చుట్టూ అహోరాత్రులు కునుకు లేని వెతలు పడుతున్నా కూడా కనీస కట్ట యూరియా బస్తా అందడం ప్రశ్నార్థకంగా మారిన దుస్థితి కొనిజర్ల మండలంలో దాపురించింది. చేసేది లేక రైతులు శుక్రవారం స్థానిక కొనిజర్ల పంచాయతీ కార్యాలయం నందు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ శుక్రవారం యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్న సమాచారం మేరకు బుధవారం సాయంత్రం నుండే రైతులందరము సీరియల్లో ఉండి తెల్లవార్లు నిద్ర ఆగారాలు మాని యూరియా కోసం పడిగాపులు కాసినా కూడా , ముందు వరుసలో ఉన్న కొందరికే యూరియా ఒకటి రెండు బస్తాలు అందగా, మిగతా వారికి నిరాసే మిగలడంతో. చేసేదిలేక రైతులు అందరికి సరిపడా యూరియా అందించాలని నిరసన



చేపట్టామని ఆవేదన వ్యక్తం చేస్తూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతులందరికీ యూరియా, ఇతర మోలిక సహకార సౌకర్యాలు కల్పించి, మెరుగైన కృషి చేయాల్సిన పాలకులే .. గత రెండు నెలలుగా వ్యతిరేక రాజకీయ కోణంలో ప్రభుత్వాలు పయనిస్తూ.. రైతులకు సరిపడా యూరియా అందించడంలో విఫలమైనా కూడా..ఆ దిశగా ప్రభుత్వం ద్రుష్టి సారించినా కూడా పూర్తి స్థాయిలో యూరియా అందించకపోవడంతో.. అట్టి యూరియా కష్టాల పాపం అన్నదాతలను అహోరాత్రులు వెంటాడుతుందన్న విషయం సుస్పష్టం. కాగా రైతులందరికీ యూరియా సరిపడా అందేలా ప్రభుత్వం, అధికారులు తక్షణ చర్యలు తీసుకోని ఆదుకోవాలని రైతులు కోరినారు. యూరియా అందేలా చర్యలు తీసుకుంటా.. ఏవో బాలాజీ నిరసన చేపట్టిన రైతులందరితో స్థానిక కొనిజర్ల ఎస్సై జి సూరజ్ సమక్షంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి



డి బాలాజీ మాట్లాడి అందరికీ సరిపడా యూరియా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రభుత్వం నుండి గత సంవత్సరం కంటే అధికంగా యూరియా వచ్చినా కూడా, కొందరు సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారంతో రైతులు అవసరానికి మించి ముందస్తు అధికంగా యూరియా కొనుగోలు చేస్తుండడంతో యూరియా కొరత ఏర్పడిందని.. శుక్రవారం కొణిజర్ల సొసైటీకి 960 యూరియా బస్తాలు రాగా,రైతులు అధికంగా రావడంతో కొందరికి అందలేదని తెలిపారు, శనివారం కూడా సొసైటీ కి 50 టన్నుల యూరియా వస్తుందని, కొనిజర్ల కు 30 టన్నులు, సింగరాయపాలెం కి 20 టన్నులు చొప్పున కేటాయించి పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులందరికీ సరిపడ అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## డయాలసిస్ పేషెంట్ మృతి

*కారేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ అంబులెన్స్ లో తరలిస్తున్న డయాలసిస్ పేషెంట్ మార్గ మధ్యలో మృతి చెందిన సంఘటన శుక్రవారం సింగరేణి (కారేపల్లి) మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం రేపల్లె వాడకు చెందిన లకావత్ లోక్యా (50) శుక్రవారం ఉదయం ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ చేపించుకుంటుండగా ఆరోగ్యం క్షీణించింది. దీంతో ఆయన భార్యతో పాటు సోదరుడి కూతురు అత్యవసర వైద్యం కోసం ఆక్సిజన్ అమర్చి అంబులెన్స్ లో కారేపల్లి మీదుగా ఖమ్మం తీసుకెళ్తున్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

*కారేపల్లి, సెప్టెంబర్ 19 : ప్రభాతవార్త*

పురుగుల మందు తాగి ఆస్పత్రిలోచికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి విషమించడంతో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండల పరిధిలోని బజ్జతండాకు చెందిన బానోతు భద్రు సింగ్ (50) నాలుగు రోజుల క్రిందట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. నాలుగు రోజులుగా వైద్యం కొనసాగుతుంది. కాగా పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం కన్నుమూసినట్లు తెలిపారు. భద్రు సింగ్కు భార్య జ్యోతి, కుమారుడు, కుమార్తెఉన్నారు.

## మోతాదు ప్రకారమే యూరియా వాడకం చేపట్టాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :*

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్ల య్య కామేపల్లి మండలంలో రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియను శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు.కామేపల్లి సొసైటీ పరిధిలోని ముచ్చర్ల సబ్ సెంటర్ లో యూరియా పంపిణీ కేంద్రాన్ని సందర్శించి పంపిణీ ప్రక్రియను పరిశీలించడం జరిగిం ది.ఈ సందర్భంగా రైతులకు పలు సూచ నలు చేశారు.మోతాదు ప్రకారమే యూరియా వాడకం చేసుకోవాలని,యూరియాని దఫా దఫాలుగా వాడకం చేసుకోవాలనికోరారు.రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా వస్తూ ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి,ముచ్చర్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.దీపక్ రెడ్డి,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ గబ్రునాయక్, కామేపల్లి సొసైటీ సెక్రటరీ గాదె నాగయ్య,సొసైటీ సి బ్బంది యన్నమాల శ్యామ్,గాదెసత్యనారాయణ,రైతులుసుంకిరెడ్డిదామోదర్రెడ్డి,ఇమ్మడి రామ నాథం,ఎం.వెంకటేశ్వర్లు,కాట్రాల రాంబాబు,కరలపూడి రాజు తదితరులు

## బిజేపి ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్



*తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా తల్లాడ బిజేపి మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛ్ భారత్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల రమేష్, చల్లా నరేష్, గొల్లమందల నరేష్, యద్దనపూడి శ్రీనివాసరావు, సంగీతం సాయిచంద్, చౌడ నాగేశ్వరరావు, కటిక నరసింహారావు, చల్లా రాము, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన నారాయణపురం విద్యార్థి

*తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని నారాయణపురం గ్రామనికి చెందిన వేమిరెడ్డి నరసింహారెడ్డి - విజయలక్ష్మి దంపతుల కుమారుడు జైపాల్రెడ్డి జిల్లా స్థాయిలో షూటింగ్, రన్నింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించాడు. జైపాల్రెడ్డి వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా షూటింగ్, రన్నింగ్లో మంచి ప్రతిభ కనబరుస్తూ అంచలంచెలుగా ఎదిగాడు. మణుగూరులో జరిగిన ఎన్సిసి జిల్లా స్థాయిలో షూటింగ్, రన్నింగ్లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో ప్రధమ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థికి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## తల్లాడ తహశీల్దార్గా టి. కరుణాకర్రెడ్డి

*తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



తల్లాడ తహశీల్దార్గా టి. కరుణాకర్రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు తహశీల్దార్గా పనిచేసిన సురేష్ కుమార్ ఏసిబి దాడుల్లో పట్టుబడటంతో చింతకాని తహశీల్దార్గా పనిచేస్తున్న కరుణాకర్రెడ్డిని కలెక్టర్ తల్లాడకు బదిలీ చేశారు. రాజకీయంగా చైతన్యవంతమైన మండలంలో తహశీల్దార్ వృత్తి కత్తి మీద సాము లాంటిదే. కొన్ని సందర్భాల్లో నాయకులు చెప్పేదొకటి.. చేసేదొకటిగా జరుగుతుండగా రాజకీయంగా కూడా తల్లాడ మండలం జిల్లాలోనే ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. మండలంలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ బలమైన శక్తిగా ఉండటంతో పాటు నాయకులు కూడా తన ఉనికిని చాటుకోవడం కోసం అధికారులపై ఒత్తిడి తీసుకురావడం తాజాగా మారుతున్న తరుణంలో కరుణాకర్రెడ్డి తహశీల్దార్గా ఎలా రాణిస్తారో వేచి చూడాల్సి ఉంది. తహశీల్దార్ కరుణాకర్రెడ్డికి సిబ్బంది స్వాగతం పలకగా, ఎవరెవరూ ఏం చేస్తారో అని అడిగి తెలుసుకున్నారు.

## మట్టా దయానంద్ నివాళులు

*తల్లాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని మల్సూరుతండాలో మృతిచెందిన మాళోతు నాగమణి మృతదేహాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సందర్శించి, నివాళులర్పించారు. నాగమణి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగం నీరజా చౌదరి, కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, పసుమర్తి చందర్రావు, శ్రీను, దశరథ నాయక్ పాల్గొన్నారు.

## తల్లి బంగారం కోసం తనయుల కొట్లాట

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

తల్లి బంగారం కోసం తనయుల కొట్లాటలో అన్న నాగిరెడ్డి భార్య పద్మ, అన్న కొడుకు అంజిరెడ్డి కి తీవ్ర గాయాలైన సంఘటన లక్ష్మీ మ్మపురంలో బుదవారం సాయంత్రం చోటుచేసుకుంది. బూర్గంపహాడ్ ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీ మ్మపురం గ్రామంలోని ఆసుల నాగిరెడ్డి రామకృష్ణారెడ్డి లా తల్లి కి సంబంధించి బంగారం అన్నకొడుకు కి అవసర నిమిత్తం ఇచ్చిందని తెలియడంతో అన్న కుటుంబంతో తమ్ముడు కుటుంబం గొడవ పడుతున్న సమయంలో అన్న తమ్ముడి భార్యని కొడుకుని బండరాయితో బలంగా మోదడంతో తీవ్ర గాయాల పాలయ్యారు వీరిని భద్రాచలంలోని ఓ వైద్యశాలలో చేర్పించారు. బాధితుడు నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు అసులు


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II,**
**1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**OA. NO: 579/2025**

Between:
**M/s KOTAK MAHINDRA BANK.**
**REPRESENTED BY AUTHORISED OFFICER ...APPLICANT**
AND
**M/S. ROYAL AUTOMOTIVES**
REP BY ITS PROPRIETOR **SRI CH NARENDER REDDY OTHERS**
**....DEFENDANTS**

To,
**DI) ROYAL AUTO MOTIVES,** Rep by its Proprietor Ch Narender Reddy Having its office at, Plot No: 31, Pakabanda Bazar, Khammam, Telangana, Pin: 507002
**D2) M/s Hemanth Automotives,**
Rep by its Proprietor, Sri Ch Narender Reddy, Having its Office At NTR, Shop No. 4 & 5, Kissan Complex, Pacs Sathupally, RTC bus stand, Vemsoor Road, Opp: TVS Showroom, Sathupally, Khammam, Telangana-507 303
**D3) Ch Narender Reddy,** S/o Ch Venkateswar Reddy, H,No. 3-15, Gudimalkauram, Village, Mellacheru Mandal, Nalgonda District, Telangana-508 246
**D4) Ch Venkateswar Reddy,** S/o Ch Bali Reddy H.No 6-97, Gudimalkauram,. Village, Mellacheru Mandal, Nalgonda District, Telangana-508 246
**D5) Smt Ch Bharathi,** D/o K Mallikarjuna Reddy, H.No. 6-97, Mittapalli Village, Tallada Mandal, Khammam District, Telangana 507167.

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

Please take the summons in the above O.A filed by the Applicant for recovery of **Rs.15,36,24,231.27 Ps** (Rs. Fifteen Crores, Thirty six Lakhs, Twenty Four Thousand, Two Hundred Thirty One and paise Twenty seven Only) as on 25-12-2024. against the Defendants. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu edition daily newspaper having circulation in Khammam and Nalgonda and posted the Matter on **28.10.2025.**
In accordance with sub- section (4) of section 19 of the Act, you the defendants are directed as under;
1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No III A of the original application;
3) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or otherwise except in the ordinary course of his business and properties specified or disclosed under serial number III A of the original application without the prior approval of the Tribunal;
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **28.10.2025 at 10.30 a.m** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should Not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the **17th day of September, 2025.**

**Sd/- REGISTRAR**
**Debts Recovery Tribunal - II**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.

# నేడు స్పెషల్ హెల్త్ క్యాంప్

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోమొరంపల్లి బంజర ప్రాథమిక వైద్యశాలలో నేడు స్పెషల్ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వైద్యురాలు డాక్టర్ లక్ష్మి సాహితి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేడు వైద్య నిపుణులు హాజరవుతారని పిహెచ్సి పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని తెలియజేశారు. అలాగే ఇప్పటివరకు పుట్టినప్పటి నుండి 16 సంవత్సరాల లో వ్యాక్సిన్ తీసుకోని పిల్లలు స్పెషల్ డ్రైవ్ వ్యాక్సిన్ లో భాగంగా వాక్సిన్ తీసుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్న ఉన్న కోరారు.






# పిఆర్టీయూ ఆధ్వర్యంలో బెక్కంటికి సన్మానం

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

నూతనంగా గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నతి పొందిన సందర్భంగా సూది రెడ్డి నాగిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావును శుక్రవారం పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పి.దామోదర్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షమయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిఆర్టియు రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



# ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబురాలు

*దుమ్ముగూడెం ప్రబభాతవార్త:*





దుమ్మగూడెం మండలంలోని రామచంద్రుని పేట ప్రభుత్వ గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఉపాధ్యాయులు విద్యార్థినులు అందరూ కలిసి ఆటపాటలతో బతుకమ్మలను పూజించి ఘనంగా జరుపుకున్నారు పాఠశాల హెచ్ఎం అరుణ కుమారి, ఎఫ్ఎసి హెచ్ఎం రాధాకృష్ణ సమక్షంలో పాఠశాలలకు దసరా సెలవులు ఉన్నందున ముందుగా బతుకమ్మ సంబరాలు రామచంద్రుని పేటలో అంబరాన్ని అంటాయి ఎంతో కోలాహలంగా ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు పాడి డ్యాన్స్ లేచి ఎంతో సంతోషంగా జరుపుకున్నారు ఇంకా పాఠశాల ఉపాధ్యాయులు సైదులు ,గోపాలకృష్ణ మేడం శాంతి పద్మ పార్వతి సరస్వతి అనుష జమున జయమ్మ కృష్ణకుమారి పాఠశాల వార్డెన్ మేడం సంధ్య శ్రీదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించాలి

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్ముగూడెం రైతులకు అవసరమైన యూరియాను వెంటనే అందించాలి పత్తి కింటాకు 10.075 నిర్ణయించాలి అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ పిలుపు 2025 సెప్టెంబర్ 16 నుండి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరపండి ఈ సందర్భంగా అయితే రైతు సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను అడవి రామవరంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాసులైన ప్రజాపంద డివిజన్ నాయకులు సాయన్న మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాలీ చాలని ఏరియాను దిగుమతి చేసి రైతులను అధోగతి పట్టిస్తున్నారని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఎన్నడూ బాగుపడలేదని ఈ ప్రభుత్వాల దుస్థితి కూడా అలానే ఉంటుందని అన్నారు ప్రియమైన ప్రజలారా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తూ ఉన్నాయి రెండు ప్రభుత్వాలు కూడా మేము రైతు పక్షపాత్తులమని రైతంగం కోసం సర్వం వడ్డీ పనిచేస్తామని మాట్లాడుతున్నాయి కానీ వాస్తవానికి అవి సొల్లు కబుర్లు అని మనం గుర్తించవచ్చును ప్రధానంగా ప్రజల జీవనాధారమైన వ్యవసాయాన్ని కాపాడుటకు పాలకుల యొక్క చిత్తశుద్ధిలో లోపిస్తుందని లోపాన్ని మనం గుర్తించవచ్చును రాష్ట్రంలో రైతులు ముందస్తు వర్షాలు కురిసినందున పెద్ద మొత్తంలో పంటలను సాగు చేసినారు సాగుచేసిన పంటలకు రసాయన ఎరువులు అవసరం ఎరువులు వేస్తే గాని పంటలు వేపుగా పెరుగుతాయి పంట దిగుబడి కి గ్యారెంటీ ఉంటుంది ఈ సీజన్ ఏప్రిల్ నుండి రాష్ట్రానికి రావలసిన యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం కోతలు విధిస్తూ వస్తున్నది ఈ నెల ఆఖరు వరకు 9.91, మెట్రో టన్నుల రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సి ఉండగా ఏడు లక్షల మెట్రో టన్నుల యూరియా మాత్రమే వచ్చింది ఇంకా సుమారు మూడు లక్షల మెట్రో టన్నుల కొరత ఉంది పంటలకు సిరు పొట్ట దశలో యూరియా వేయాల్సి ఉంది ఒకవేళ యూరియా అదునులో వేసుకోకుంటే పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోతుంది పెట్టిన పెట్టుబడులు చేసిన కష్టం వృధా అవుతాయి రైతులు అప్పుల్లో



ఉన్నారు మరింతగా అప్పుల పాలు అవుతారు ఆయన కేంద్ర ప్రభుత్వం సరిపోయినంత యూరియాను సరఫరా చేశామని నమ్మవలకుతున్నది రాష్ట్ర ప్రభుత్వం యూరియా డిమాండ్కు తగ్గిన యూరియా రావడం లేదని మాట్లాడుతున్నది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోబూజులాటలో కష్టించి పనిచేసే రైతులు అధోగతి పాలవుతున్నారు తెల్లవారుజామున నుండి సొసైటీ సెంటర్లో పడి కాపులు కాస్తున్నారు అయినప్పటికీ రైతులకు ఊరియా దొరకడం లేదు కానీ ప్రైవేటు షాపుల్లో బ్లాక్ మార్కెట్టు పెరిగిపోతుంది బ్లాక్ మార్కెట్లను రద్దుచేసి రైతులకు సరిపడినంత యూరియా ఇవ్వాలి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి రైతులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం దాడులు ఆపాలి డిమాండ్ చేశారు రైతులకు అవసరమైన ఏరియాను వెంటనే పంపిణీ చేయాలి అమెరికా భారత్ స్వర స్వర వాణిజ్య ఒప్పందాల్లో భాగంగా పత్తిపై వేసిన శుంకాన్ని పునరుద్ధరించాలి పత్తి పంటకు కనీస మద్దతు ధరను నిర్ణయించాలి10075 నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి స్వామినాథన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు సమగ్ర ఖర్చుల పాతిపదికన కనీస మద్దతు ధరలను నిర్ణయించాలి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి పోడు భూముల సాగు చేసుకుంటున్నా రైతులపై ఫారెస్ట్ అధికారుల దర్శనం ఆపాలి పోడు సాగు దారులు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా పూర్తిస్థాయి ఆకు పత్రాలు ఇవ్వాలి వరదల వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు 50000 నష్టపరిహారం ఇవ్వాలి ఈ కార్యక్రమంలో ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు ముదిరాజు , దుమ్ముగూడెం ప్రజాపంద మండల కమిటీ సభ్యులు కొమరం బాబు మారయ్య లక్ష్మి సునీత అన్నపూర్ణ వెంకటరత్నమ్మ ముత్తమ్మ భద్రయ్య రామయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ అవగాహన క్యాంపు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*

దుమ్మగూడెం మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వస్థనారిశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ అవగాహన క్యాంపు నిర్వహించడం జరిగింది. క్యాంపులో భాగంగా బిపి,షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్, టీబీ వ్యాధి స్క్రీనింగ్, గర్భవతులకు చెకప్ లు, టీకా ఇవ్వడం, రక్తహీనతకు సంబంధించిన పరీక్షలు, మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన మరియు మహిళల ఆరోగ్యానికి సంబంధించిన విషయాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు.

# డైలీవేజ్ కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

*చర్ల,సెప్టెంబర్ 19,( ప్రభాతవార్త ):*



మండలంలో పెదముడిసిలేరు గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని జీతాలు సరిగా ఇవ్వడం లేదని ఈ నెల 12 నుండి సమ్మె చేస్తున్నారు.వారి సమ్మెకు బిఆర్ ఎస్ పార్టీ శుక్రవారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆపార్టీ తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు మాట్లాడారు. డైలీవేజ్ వర్కర్లకు రావలసిన జీతం బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి వారిని పర్మినెంట్ చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజాపాలనని చెప్పి ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుంది వెట్టి చాకిరి చేయించుకుంటూ జీతం వస్తే గాని రోజు గడవని కార్మికులకు జీతాలు ఆపి వేస్తున్నారని అధికారులు వెంటనే స్పందించాలని ఐటిడిఏ పివో సమస్యలపై స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్యామల రామారావు కారం కోటేష్ పూనెం నారాయణ పూనం ముత్తయ్య నరసింహారావు లక్ష్మయ్య పూజారి శ్రీను పూజారి మహేష్ ఎస్.కే వహీద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో యూరియ అందించాలి

**- బ్లాక్ మార్కెట్‌కు తరలకుండట నియంత్రించాలి**

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్**

*చర్ల,సెప్టెంబర్ 19 ( ప్రభాతవార్త ) :*



వ్యవసాయం రైతులకు సకాలంలో యూరియాను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశం లో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే యూరియా కొరత ఏర్పడిందని ఆయన విమర్శించారు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ శత కోటీశ్వరులకు దేశ సంపద కట్టబెట్టే పనిలో ఉన్న శ్రద్ధ రైతులకు యూరియా అందించడంలో లేదని అన్నారు.వ్యవసాయ సీజన్ కు ముందే ఎరువులు దిగుమతి చేసుకోవాలి కానీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల దేశంలో 11 రాష్ట్రాలలో కొరత ఏర్పడి రైతులు అవస్థలు పడుతున్నారన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించేలా చర్యలు తీసుకోవాలని, వచ్చిన యూరియా బ్లాక్ మార్కెట్ కు వెళ్ళకుండా నియంత్రించాలని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం యూరియా కొరత పై అఖిల పక్ష పార్టీలతో కలిసి కేంద్ర ప్రభుత్వం పై పోరాటం చేయాలని కోరారు, సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కావాల్సిన పరిస్థితి రావడం పాలక వర్గాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన పేదలకు ఎక్కడ స్థలం ఉన్నా ఇంటి నిర్మించుకునే అవకాశం కల్పించాలని కోరారు. కొంత మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ఫోటో దిగిన ఇంటి స్థలం వివాదం ఉన్నా ఏదైనా. సమస్య ఉన్నా వేరే స్థలం లో నిర్మాణం చేసుకోకుండా అధికారులు అడ్డుపడుతున్నారని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు మండల కమిటీ సభ్యులు దొడ్డి హరినాగర్మ బందెల చంటి షారోని వరలక్ష్మి శ్యామల చంద్రం రాంబాబు దున్న సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

## - కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

## - ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కొత్తగూడెం ప్రభాతవార్త:



పేదవిద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ.58లక్షల వ్యయంతో చేపట్టనున్న మరమ్మత్తు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించేయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పేదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ



విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హుదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని, ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతిరాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# సోలార్ ఎల్ఈడీ స్ట్రీట్ లైట్ పంపిణీ చేసిన జీఎం

రుద్రంపూర్ ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా గరీబ్ పేట్ గ్రామాలకు సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ పంపిణీ చేశారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు కొత్తగూడెం ఏరియాలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా గరీబ్ పేట్ గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామ ప్రజలకు 15 సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ పంపిణీ చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరుకావడమైనది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్ లను తీసుకొని ఎక్కడ వాటి అవసరత ఉన్న ప్రదేశాలలో అమర్చుకొని వాడుకోవలసినదిగా తెలియజేయడం జరిగింది మరియు ఇంకా రాబోవు రోజులలో కూడా కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను సింగరేణి సంస్థ అందించడంలో ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐఆర్ఎస్ గారి ఆదేశానుసారం డైరెక్టర్ (పి పి) కే. వెంకటేశ్వర్లు సహకారంతో 15 (పదిహేను) సోలార్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్, 04 (నాలుగు) విద్యుత్ స్తంభాలు మరియు 100 ట్రీ గార్డ్స్ లను పంపిణీ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జీఎంతో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున రావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జీఎం జీ.వి.కోటిరెడ్డి, వికే కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం రమేష్, ఎజిఎం(సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు మరియు జిఎం కార్యాలయంలోని వివిధ విభాగాల అధిపతులు ఇతర అధికారులు మరియు సిబ్బంది యూనియన్ ప్రతినిధులు మరియు గరీబ్ పేట్ గ్రామ పంచాయతీ సెక్రటరీ రోహిణి మరియు గరీబ్ పేట్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండలంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం..

చుంచుపల్లి ప్రభాతవార్త:

చుంచుపల్లి మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల, రుద్రంపూర్లో శుక్రవారం ఘనంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టిన సేవా కార్యక్రమాలు మోడీ జన్మదిన వారోత్సవాల భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాలలో గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించడం ద్వారా విద్యార్థులకు దోమల ద్వారా కలిగే ఆరోగ్య సమస్యలను నివారించడం, అలాగే పూల మొక్కలు నాటడం ఈ కార్యక్రమంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి భద్రాద్రి జిల్లా కౌన్సిల్ సభ్యులు పొనగంటి రాజు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా



చుంచుపల్లి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు బడే రమేష్, చుంచుపల్లి మండల మహిళా అధ్యక్షురాలు జిల్లా స్వప్న, మండల ప్రధాన కార్యదర్శి రతన్లాల్ పాసి, బీసీ మోర్చా కార్యదర్శి సిల్వేరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు పిలుపునిస్తాం

## - హెచ్చరించిన గుర్తింపు సంఘం

రుద్రంపూర్ ప్రభాతవార్త:

గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం భారీఎత్తున ధర్నా, ముట్టడి చేసి జిఎం షాలెం రాజు కి మెమొరాండం ఇచ్చారు అనంతరం అనంతరం అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు, మరియు సి యండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికుల కోసం ఒప్పుకున్న డిమాండ్లపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని, అదేవిధంగా 202425 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35 లాభాల వాటాను కార్మికులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు, మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి అని కోరారు, లేనిపక్షం లో కార్మికుల



హక్కుల కోసం పోరాటం తప్పదని పేర్కొంటూ, సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం పిలుపునిస్తాం అని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమం లో, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్, ఆఫీస్ బేరర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హీరాలాల్, కుర్రు రమేష్, పిట్ కార్యదర్శులు, మధుకృష్ణ, కిషోర్, నర్సింరావు, సౌజన్య, భరణి, సీనియర్ నాయకులు, సురేందర్, మురళి, క్రిస్టోఫర్, గుమ్మడి వీరయ్య, కోటి, రవి, కుమారకృష్ణ, భుక్య రమేష్, బిడి వెంకటరమణ, కుమార్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# విష్ణు కుమార్ పంచార్య మృతి

## - పతంజలి సేవా కేంద్రం నిర్వాహకుడి మృతి

## - ఘననివాళులు అర్పించిన మార్వాడి సమాజం



కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:

కొత్తగూడెంలోని పతంజలి ఆరోగ్య సేవా కేంద్రం నిర్వాహకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దివంగత జుగల్ కిషోర్ పంచార్య పెద్ద కుమారుడు విష్ణు కుమార్ పంచార్య గురువారం రాత్రి అకాల మృత్యువుకు గురి కావడంతో మార్వాడి సమాజం కన్నీరు మున్నీరుగా విలపించింది. మార్వాడి సమాజంలోని పెద్దలు శుక్రవారం విష్ణు కుమార్ భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు ఆయన ఆయుర్వేద వైద్య సేవలను కొనియాడారు. నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న వారిలో విష్ణుకుమార్ సోదరులుఅశోక్ కుమార్ పంచార్య, మార్వాడి సత్రం మేనేజర్ గోపాల్ పంచార్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా విశ్రాంత రవాణా అధికారి ధనరాజ్ బజాజ్, అశోక్ రాటి, వల్లభ దాస్ దామోదర్ దాస్ అటాస్నియా, దుర్గ శంకర్ జాజు, శంకర్, ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ సుగుణారావు, ప్రముఖ సంఘ సేవకులు లగడపాటి రమేష్ చంద్, నరేంద్ర కుమార్ సోనీ, విమల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ

కొత్తగూడెం ప్రభాతవార్త:

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్డిఓ మధు, ఎలక్షన్ సూపరింటెంట్ రంగ ప్రసాద్, ఏఈఆర్వోలు ధారా ప్రసాద్, పుల్లయ్య, తదితరులు మరియు ఎన్నికల నిర్వహణ సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

# చిన్న ప్రీమియం - పెద్ద భద్రత..

**- బీమా ప్రతి కుటుంబానికి రక్షణ..**

**- రీజనల్ మేనేజర్ ఎం.సత్యనారాయణ**

ములకలపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :

తక్కువ ప్రీమియంతో ఎక్కువ భద్రత ఉంటుందని రీజనల్ మేనేజర్ ఎం సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పూసుగూడెం ఎస్బిఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో జన్ సురక్ష క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ....కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలు ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన,ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలపై కస్టమర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఖాతాదారుడు పథకాలను యాక్టివ్ చేసుకోవడం వల్లన ప్రభుత్వ పథకాలు డైరెక్ట్ బెనిఫిట్



ట్రాన్స ఫర్, ఇన్స రెన్సు వంటి ప్రయోజనాలు నిరంతరం అందుతాయని అన్నారు. ఈ పథకాల వల్లన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక రక్షన కల్పించడానికి ఎంతో ఉపయోగకరంగ ఉంటాయి.భవిషత్ కోసం ప్రతి కుటుంబానికి కనీసం ఒక బీమా కవరేజ్,పింఛన్ చాలా ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి నాగేంద్ర బాబు,ఫైనాసియల్ ఇన్స రెన్సు మేనేజర్ పద్మ శ్రీ, సిఎఫెయల్ నవీన్ బాబు,కమ్యూనిటీ కోఆర్డినేటర్ చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాంనగర్ గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించిన వైద్య బృందం

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో మహాలక్ష్మి**

**- వారానికి రెండుసార్లు నీటి నిల్వ సంపులను శుభ్రపరచుకోవాలి**

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 19(ప్రభాతవార్త):



అన్నపురెడ్డిపల్లి మండలం,పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ,రాంనగర్ గ్రామంలో డ్రై డే కార్యక్రమంతో పాటు దోమల మందు పిచికారి



కార్యక్రమంను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య బృందం శుక్రవారం నిర్వహించారు.వైద్య సిబ్బంది,గ్రామాపంచాయితీ సిబ్బందితో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి. గ్రామంలోని గృహాలను సందర్శించి.కొంతకాలంగా వర్షాలు విస్తృతంగా పడటం వల్ల ఇళ్ళు పరిసరాల్లోని ప్లాస్టిక్ డబ్బాల్లో,ఇతర వస్తువుల్లో నిల్వఉండే నీటిని గ్రామప్రజలు తొలగించుకోని.పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు చేశారు.గృహ అవసరాలకు వాడే నీటిని.మూడు రోజులకు మించి వాడొద్దని.నీటినిల్వలు వల్ల దోమలు ఉధృతి పెరుగుతోందని.వైద్యురాలు ప్రియాంక ప్రజలకు తెలియజేశారు.వారానికి రెండుసార్లు నీటి నిల్వ సంపులను శుభ్రపరచకొని వాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి,వైద్యురాలు ప్రియాంక,హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి,హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు,పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ సెక్రటరీ నరేష్,హెల్త్ అసిస్టెంట్ రామదాసు,ఆరోగ్య కార్యకర్త జ్యోతి,ఆశా కార్యకర్త లక్ష్మి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:** మండల పరిధిలోని కాకర్ల గ్రామ సమీపంలో ఉన్న ఎత్తైన పాలగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం మరియు గాయత్రీ హోమం పూజా కార్యక్రమాలను శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.



# జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ముగ్గురు సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు

చంద్రుగొండ, ప్రభాతవార్త :

చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయి వాలీబాల్ కోకో పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ కోకో కబడ్డీ పోటీలు నిర్వహించగా పాఠశాలకు చెందిన యెన్ మనీష్ జగన్ పి హర్షత్తులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లత తెలియజేశారు. ఈ




సందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఈ టి షాహిద్ ఆఫ్రిది, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మాత పారాయణం

పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:

పాలవంచలోగల బొల్లోరి గూడెంలో శ్రీ లలితా కామేశ్వరి అమ్మవారి ఆలయంలో వేంచేసి ఉన్న ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత అమ్మవారికి ఆర్యవైశ్య మహిళలచే, వాసవి మాత పారాయణం చేసి అమ్మవారికి వడిబియ్యం, అష్టోత్తరం, కుంకుమ పూజలు, వేద పండితులు సాయి చైతన్య శర్మచే పూజలు చేయించడం వడిబియ్యం సమర్పించడం జరిగినది, సాయి చైతన్య అయ్య గారికి పూజల నిమిత్తం వాసవి వనిత క్లబ్ జిల్లా క్యాబినెట్ మహిళా సభ్యులు అయినా గుబ్బదుర్గా సహకారంతో 6000 రూపాయలు ఇవ్వడం జరిగింది వాసవి మాత



అమ్మవారి అలంకరణ మరియు ప్రసాదాలు కంటాల జగదీష్ భారతీ దంపతులు సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మీ, పసుమర్తినిర్మల, పాలకుర్తి సుమ లత , చిదిరాల స్రవంతి, వంకదార ఇందిర, వారణాసి ధనలక్ష్మి, గర్రె కళ్యాణి, కంటాల జ్యోతి, రాయపూడి విశ్వాంబరి, అయిత ఝాన్సీ లక్ష్మి, జ్ఞాన ప్రసూన, కొప్పరపు నాగేశ్వరి, రేపాక అనురాధ, శివానందుల ఉమా, పసుమర్తి పద్మజ, నల్లమల్లి సుజాత, సులోచన, కొండ్లె సుజాత, వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు సంక రమాకుమారి, కొప్పరపు శ్వేత, రాయపూడి జయ వారణాసి కళావతి తదితరులు పాల్గొన్నారు




# దుద్దుకూరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దుద్దుకూరి రామారావు తండ్రి గోపయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి మరణంతో దుఃఖంతో ఉన్న రామారావుతో పాటు కుటుంబ సభ్యులను సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం పరామర్శించారు. గోపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబానికి సంతాప సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాయకులు ఎల్లంకి మధు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, గుడిమెట్ల సీతయ్య, రాజేశ్వరరావు, సామేలు, కొండ వీరయ్య, ముత్యాలు, అనుమల అశోక్, భద్రయ్య, చాంద్ పాషా ఉన్నారు.

# క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహదపడతాయి

**- జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మీ**

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:

పాఠశాలల క్రీడలు విద్యార్థుల శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. చంద్రుగొండ జోనల్ స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగాయి. క్రీడల ముగింపు సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని కోరారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, సీనియర్స్ మరియు జూనియర్స్ విభాగాల్లో పోటీలు బాలికలు మరియు బాలురకు జరిగాయి. ఓవరాల్ ఛాంపియన్షిప్ ను అన్నపురెడ్డిపల్లి మండల విద్యార్థిని విద్యార్థులు గెలుచుకోగా, రెండవ స్థానంలో చంద్రుగొండ మండల విద్యార్థులు పథకాలు సాధించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎంఈఓ జుంకీలాల్, అన్నపురెడ్డిపల్లి ఎంఈఓ ఆనంద్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ లతోపాటు హెడ్మాస్టర్లు లక్ష్మీ నరసయ్య, మీరా సాహెబ్ మూడు మండలాల పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలకు బహుమతి ప్రదాత పెండ్యాల అప్పారావు మెమోరియల్ తరఫున కుమారులు పెండ్యాల రాజశేఖర్, పెండ్యాల శాంతారామ్ బహూకరించారు. మెడల్స్ ను స్థానిక గ్రామ పెద్దలు ఇల్లంగి తిరుపతిరావు, బుడిపూడి ప్రభాకర్ రావు, బుడిపూడి ప్రతాప్, పోతురాజు రామారావు విజేతలకు మెడల్స్ ను బహుకరించారు.



# వంద పడకల ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలి

**- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**

**మధిర సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :** మధిర పట్టణంలో గత ప్రభుత్వ కాలంలో నిర్మాణం చేపట్టిన వంద పడకల ఆసుపత్రిని తక్షణమే ప్రారంభించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి, మడుపల్లి గోపాలరావు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ప్రజల సొమ్ముతో సుమారు రూ.40 కోట్ల అంచనా తో నిర్మాణం చేపట్టి పూర్తిచేసిన వంద పడకల ఆసుపత్రిని రెండు ఏళ్ళు గడుస్తున్న ప్రారంభించకపోవడం పై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నదని సీఎం,డిప్యూటీ సీఎంలు నిత్యం మాట్లాడుతున్నారని, మరి ప్రజల సంక్షేమం కోసం పేద ప్రజల వైద్య సేవల కోసం నిర్మించిన ఆసుపత్రిని నిర్లక్ష్యం చేయడం పై డిప్యూటీ సీఎం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో నిర్మాణం చేపట్టిందన్న సాకుతో ప్రారంభించటం లేదంటూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వాదనను మడుపల్లి తప్పుపట్టారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని ప్రజల నుండి వసూలు చేసిన పన్నులు ప్రభుత్వ ఖజానా ద్వారా చేపట్టడం జరుగుతుందని అన్నారు. మారుమూల ప్రాంతాలతో పాటు పట్టణ ప్రజలకు అన్ని వైద్య సదుపాయాలు సౌకర్యాలతో నిర్మాణం పూర్తయిన ఆసుపత్రి ప్రస్తుతం నిరుపయోగంగా మారిందని, కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన



వైద్య పరికరాలు పనికిరాకుండా పోయే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. తక్షణమే ఆసుపత్రి ప్రారంభించేలా ప్రారంభించేలా డిప్యూటీ సీఎం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం ప్రజల తరఫున సంతకాల సేకరణ కార్యక్రమంతో ఉద్యమ కార్యచరణను చేపట్టామని, పాదయాత్ర తో పాటు ఆసుపత్రి ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మడుపల్లి గోపాలరావు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులకు శీలం నరసింహారావు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, మండల కార్యదర్శి మంద సైదులు, నాయకులు తేలబ్రోలు రాధాకృష్ణ ,పెంటి వెంకటరావు,పుచ్చకాయల కిషోర్, అనుములు భాస్కరరావు, ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక రవాణా పకడ్బందీగా నిర్వహించాలి...

**- అక్రమ రవాణాకు చెక్ పెట్టాలి...**

**- మధ్యాహ్నం 12 గంటలలోపే కుపనులు మంజూరు చేయాలి..**

**- అధికారుల సమీక్ష సమావేశంలో ఆర్డిఓ నరసింహారావు**

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 19:



ఇసుక రవాణా ఎటువంటి అక్రమాలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డిఓ నరసింహారావు తెలిపారు మండల పరిధిలోని చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో నరసింహారావు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా కి అధికారులందరూ సమిష్టిగా కృషి చేసి నివారించాలన్నారు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కూపన్లు జారీ చేయాలని ఆ తర్వాత 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటల లోపు తీసుకున్న కూపన్లు తో ట్రాక్టర్ ఇసుక రేవులోకి వెళ్లాలని ఆరు గంటలకు దాటిన తర్వాత మున్నేటిలోకి పోవటానికి వీలులేదని ఆయన స్పష్టం చేశారు 12 గంటల తర్వాత వచ్చిన ట్రాక్టర్లకు ఆ తదుపరి మరుసటి రోజు కూపన్లు




జారీ చేయాలి కానీ ఆ రోజే కూపన్లు ఇవ్వకూడదన్నారు ఇందిరమ్మ ఇళ్లకు ఇచ్చే కూపన్ ట్రాక్టర్ డిడి 200 రూపాయలు ఐకెపి 50 రూపాయల గ్రామపంచాయతీకి ఇంకొక 50 రూపాయలు తాసిల్దార్ అకౌంట్ నుంచి ప్రభుత్వానికి వెళ్తాయని ఆయన తెలిపారు ఇందిరమ్మ ఇళ్లకు కాకుండా ప్రైవేట్ ఇళ్లకు తోలే ట్రాక్టర్లకు 1500 రూపాయలు డి డి తీస్తే కూపన్లు జారీ చేసి 540 రూపాయాలు ఐకెపి 410 గ్రామపంచాయతీకి 550 రూపాయలు తాసిల్దార్ ఆఫీసు నుంచి ప్రభుత్వంకి వెళ్తాయని ఆయన అన్నారు ప్రత్యేకంగా కూపన్లు మీద ఊరు పేరు ..ట్రాక్టర్ నెంబరు టైమ్ అండ్ డేట్ రాసి ఉండాలని ఒక చోటకి వెళ్లాల్సిన ట్రాక్టర్ ఇంకో చోటికి వెళ్తే అది అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు పరిగణించి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలన్నారు ప్రతి ట్రాక్టర్ ను క్షుణ్ణంగా ఐకెపి గ్రామపంచాయతీ అధికారులు తనిఖీ చేసి పంపించాలని అట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించిన యెడల ఐకెపి గ్రామపంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు తహసీల్దార్ జారీ చేసిన కూపన్ మూడు రోజుల వరకు పరిగణలో ఉంటుందని ఆ తర్వాత పరిగణంలోతీసుకోకూడదని ఆయన తెలిపారు అనంతరం చిన్న మండవ మున్నేటి సందర్శించారు ఈ సమావేశంలో వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్ సాగర్ చింతకాని ముదిగొండ తాసిల్దార్లు సునీత ఎలిజిబెత్, బాబ్జి ప్రసాద్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జిపిఓలు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత బిడ్డకు దక్కిన అరుదైన గౌరవం

**- తొలి రౌండ్‌లోనే మెడికల్ సీట్ సంపాదించుకున్న వైనం**

**- పలువురు ప్రశంసల జల్లు**

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 19 :



మండల పరిధిలోని పాతర్ల పాడు గ్రామానికి చెందిన ఓ నిరుపేద దళిత బిడ్డకు అరుదైన గౌరవం దక్కింది శుక్రవారం వెల్లడించిన మెడికల్ కళాశాల సీట్లు భర్తీలో తొలి రౌండ్ లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గార్లపాటి మనీషా కు ఫ్రీ సీటు లభించింది పాతర్ల పాడు గ్రామానికి చెందిన గార్లపాటి సైదులు కుమార్తె గార్లపాటి మనిషా మొదటి నుంచి చదువులో రాణించేదని ఆ క్రమంలోనే కృషి పట్టుదలతో చదువుకొని ఫ్రీ సీటు దగ్గించుకోవడం జరిగిందన్నారు గార్లపాటి సైదులు నిరుపేద కుటుంబం అయినప్పటికీ ఉన్నత చదువులు చదివించేందుకు స్తోమత లేకపోయినా నిత్యం కష్టం చేసి తల్లిదండ్రులు మనీషా చదివించడం జరిగిందనీ కుటుంబీకులు తెలిపారు తల్లిదండ్రుల పడ్డ కష్టానికి తొలి రౌండ్ లోనే మెడికల్ సీటు సాధించిన గార్లపాటి మనిషాపై మండలా ప్రముఖులు మేధావులు ప్రశంసలు జల్లు కురిపించారు.

# రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ వోసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ

ఖమ్మం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన కొమ్ము ముత్తయ్య కూతురు ఆద్వితా నందనకు నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో అత్యవసర శస్త్ర చికిత్స కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 2లక్షలకు ఎల్ ఓ సీ పత్రం మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధిత కుటుంబానికి.. ఎంపీ రామసహాయం అందజేశారు. ఇటీవల బాలిక తల్లిదండ్రులు ఎంపీని కలిసి..క్రానియల్ రీమోడలింగ్ ఆపరేషన్ చేయించాల్సి ఉందని, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా విన్నవించగా వెంటనే స్పందించి ఈ మేరకు మంజూరు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెదడు ఎదుగుదలకు అనుకూలంగా తల ఆకృతి మార్పు కోసం జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, ఆ చిన్నారి పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని.. ఆకాంక్షించారు.

# కన్వెన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

ఇల్లందు, సింగరేణి కన్వేయన్స్, డ్రైవర్ల సమావేశం స్థానిక ఎల్లన్న భవనంలో ఈరోజు భూక్య రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ అను బంధం రాష్ట్ర అధ్యక్షులు, షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో అన్ని కార్మిక సంఘాలు అద్దె వాహనాల డ్రైవర్లకు సీఎం పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అనేక ఆందోళనలు సమ్మెల ఫలితంగా, ఆర్ ఎల్ సి, ఏ ఎల్ సి ల దగ్గర చర్చల ఫలితంగా 2023 నుండి డ్రైవర్ల జీతం నుండి ప్రతినెల సీఎంపిఎఫ్ కట్ చేస్తున్నారనీ అన్నారు. ఇప్పటివరకు ఈ డ్రైవర్ల పైసల లెక్కలు కొత్తగూడెం సీఎం పిఎఫ్ ఆఫీసుకు పోలేదని డ్రైవర్లు పోతే కమిషనర్ తేల్చి చెప్పారని మీ అధికారులను అడగండి కమిషనర్ గారు డ్రైవర్లకు బదులిచ్చారని అన్నారు. ఇల్లందు పూసపల్లి ఓసి స్టార్ట్ అవుతుందో, కాదో తెలవని అగమ్య గోచరంగా ఉందని, అద్దె వాహనాల టెండర్లు అయిపోతున్నాయని డ్రైవర్లకు ఉద్యోగం లేదని, ఎన్నిసార్లు అధికారులను అడిగిన అనేక వాయిదాలు తీసుకున్నారని ఆ లెక్కలు తేల్చడం లేదని అన్నారు. గతంలో సింగరేణి కార్మికులు 150 మంది గ్రాడ్యుటీ పైసలు ఈనాటి వరకు ఇవ్వడం లేదని వారు ఏఎల్ సి దగ్గర కేసు వేయగా డబ్బులు ఇవ్వాలని ఆర్డర్ ఇచ్చారని దీనిమీద సింగరేణి హైకోర్టుకు పోయి స్టే కోసం కేసు వేయడం ప్రయత్నం చేస్తుందన్నారు. మరి ఈ డ్రైవర్ల సంగతి ఏమిటి? ఎవరు సమాధానం చెబుతారు ఎవరు ఈ డబ్బులకు గ్యారెంటీ డ్రైవర్లు ఆందోళన లో ఉన్నారని, ఈ మధ్యనే జిఎం ని కలిసి నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. 22వ తారీఖు నాడు కన్వీనియన్స్ డ్రైవర్లు విధులు బహిష్కరించి ఆందోళనకు సిద్ధమవుతున్నారని వినతి పత్రంలో తెలియజేశారు. వెంటనే ఇల్లందు సింగరేణి అధికారులు ఈ సమస్యను పరిష్కరించలని డిమాండ్ చేశారు లేనియెడల సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఇల్లందు ఏరియా కోశాధికారి శేషయ్య గోపి వెంకన్న మహేష్, వెంకట్ సీతారాములు ప్రసాద్ నాగేశ్వరరావు నాగరాజు గాని వెంకటేశ్వర్లు ఆలీ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# ముంపు ఇళ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:** మండల పరిధిలోని ఇ బయ్యారం గ్రామంలో పెదవాగు వరద ముంపుకు గురై పలు ఇళ్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలం పెదవాగు వరద ముంపు వలన ఇంటిలోకి నీరు చేరి నానా ఇబ్బందులు పడుతున్న పలు ఇళ్ల కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు కొర్సా ఆనంద్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.వర్షాకాలం వరద ముంపు గురై పడుతున్న ఇబ్బందులను బాధితులను అడిగి తెలుసుకున్నారు.బాధితుల సమస్యలను విన్న వారు స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు తెలిపి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తామని తెలిపారు.

# మణుగూరులో ట్రాఫిక్‌పై దృష్టి పెట్టని పోలీసులు

- ఇసుక లారీల వలన స్థంభిస్తున్న ట్రాఫిక్ వ్యవస్థ
- వాలంటీర్లను ఏర్పాటు చేయని టీజీఎండీసీ పీవో
- ప్రధాన రహదారిపై తీవ్ర ఇబ్బంలు ఎదుర్కోంటున్న వాహనదారులు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 :





మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని చినరాయిగూడెం వద్ద గోదావరి నది నుంచి ఇసుక రవాణాకు అనుమతులు పొందిన సొసైటీలు ఇసుకను రవాణా చేసేందుకు ఏర్పాటు చేసుకున్న రైజింగ్ కాంట్రాక్టర్లు నియంత్రణ లేకుండా భారీ వాహనాలను ర్యాంపుల వద్దకు తరలించే క్రమంలో మణుగూరు–ఏటూరినాగారం ప్రధాన రహదారిపై ట్రాఫిక్ భారీగా స్థంభిస్తుంది. ఇటీవల కమలాపురం గ్రామం వద్ద ప్రమాదాలు చోటుచేసుకోగా రెండు రోజుల పాటు గ్రామస్తులు వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. ఈ క్రమంలో గ్రామస్తులతో మాట్లాడేందుకు మణుగూరు వచ్చిన టీజీఎండీసీ పీవో శంకర్‌నాయక్ ఇసుక లారీలను క్రమబద్ధీకరించి. రద్ధీని నియంత్రించేందుకు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ దిశగా ఎటువంటి ఏర్పాట్లు జరగక పోవడం మూలంగా యధావిధిగా లారీల రద్ధీ ఎక్కువైపోయి గ్రామాల నుంచి ఆ పరిస్థితి పట్టణానికి కూడా పాకింది. ప్రధాన రహదారి ఆర్‌అండ్‌బీ కి ఇరువైపుల అక్రమణలు ఎక్కువైపోయి అంబేద్కర్ కూడలి వద్ద చినరావిగూడెం వైపు నుంచి వస్తున్న లారీలు, చినరావిగూడెం ర్యాంపుకు వెళ్తున్న లారీలు ప్రధాన రహదారి రవాణా వ్యవస్థను మొత్తం స్థంబింపచేస్తున్నాయి. శుక్రవారం అంబేద్కర్ కూడలి వద్ద సుమారు 30 నిమిషాల పాటు వచ్చి పోయే ఇసుక లారీల మూలంగా ఆర్టీసీ, ప్రైవేట్ వాహానాలు రోడ్డుపై నిలిచిపోయాయి. చినరావిగూడెం వైపు వెళ్లాల్సిన వాహనాలకు అక్రమణ మూలంగా అక్కడ పార్కింగ్ చేసిన ఆటోలు, ట్రాలీ వ్యాపారాల మూలంగా చీమదూరే సందు కూడా లేకుండా లారీలు నిలిచిపోయాయి. ఈ ప్రాంతంలో ప్రతి రోజు సాధారణ వాహానాలతోని ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పాడుతుండగా ఇసుక లారీల మూలంగా ఈ పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. పోలీస్‌శాఖ హెల్మెట్ ఛలానాలపై పెడుతున్న దృష్టి ట్రాఫిక్ నియంత్రణపై పెట్టక పోవడం మూలంగా ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. వేగం తగ్గించుకోని ఇసుక లారీలు ప్రతి రోజు ఏదోఒక ప్రమాదానికి కారణమవుతున్నాయి. శుక్రవారం కమలాపురం గ్రామంలో ఇసుకలారీల దాటికి ఓ గోర్రె ప్రాణాలు వదిలింది. మానవ ప్రమాదాలు ఏమీ చోటుచేసుకోక పోవడం వలన గ్రామీణ ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ వేగంగా ఇసుక రవాణా చేసేయ్యాలి.. మా జేబులు నింపుకోవాలి అనే రీతిన ఆరాటపడుతున్న ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లు వారికి సహాకరిస్తున్న టీజీఎండీసీ అధికారులు ప్రమాద నివారణపై ఇచ్చిన హామీలకు కట్టుబడి వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కాంట్రాక్టర్స్ కు సమస్య ఎదురైనప్పుడు ఆ సమస్యను తమ భుజాలపై వేసుకుని గ్రామాల్లో లాఠీ జులిపిస్తున్న పోలీసులు ట్రాఫిక్ అదుపు తప్పినప్పుడు కూడా కాంట్రాక్టర్లపై అదే జులుం ప్రదర్శించాలని స్థానికులు కోరుతున్నారు.

## మున్సిపాలిటీలోపారిశుద్ధ్యకార్యక్రమాపై దృష్టి పెట్టండి...

- ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయండి..
- మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే...

సత్తుపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



వర్షాకాలం సీజన్ దృష్ట్యాముని్సపాలిటీలోని అన్ని వీధులలో పారిశుధ్య కార్యక్రమాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణంలోని పారిశుధ్య కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు తీరుపై కమిషనర్ కె నరసింహం వారి సిబ్బందితో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలోని అన్ని వీధులలో సిబ్బందితో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె అధికారులను కోరారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు తీరుపై ప్రజల్లో అసహనం కలక్కుండా సిబ్బందితో ఎప్పటికప్పుడు వీధుల్లో చెత్తాచెదారం, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ ఉండకుండా, కాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలు చెత్తాసాధారం లాంటివి ఏమీ లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలోని ఊరు ప్రారంభం నుండి చివర వరకు డివైడర్ను సుందరంగా తీర్చిదిద్దాలని, మంచి పూల మొక్కల కూడా నాటాలని సూచించారు. మున్సిపాలిటీలో నీ పేద ప్రజలకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు యాగవంతంగా పూర్తి అయ్యేటట్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే మట్ట రాగమయిదయానంద సూచించారు. ఈసమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, మేనేజర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ సురేష్, సానిటరీ సూపర్వైజర్ బాబురావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి , పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన

పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం వికలాంగుల కాలనీ లో ఈ రోజు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలో



పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ ఈ కార్యక్రమములో సాపే నరేష్, సాయి భార్గవ్,సాయి కిరణ్, పానీగంటి వినయ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గూటికి నాటి గురు శిష్యులు

- కత్తులు దూసిన రాజకీయ బరిలో ఒక్కటైన కిషోర్, పెంట్యాల
- భట్టి విక్రమార్క వ్యూహంలో కలిసేనా మనసులు
- చింతకాని మండలంలో కొనసాగుతున్న చర్చ


ఒకే గూటికి నాటి గురు శిష్యులు

చింతకాని ప్రభాతవార్త:

రాజకీయంలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు అనే పదానికి అర్థం ఉండదని మరో మారు నిరూపనైంది. రెండు దశాబ్దాల కాలం పాటు వైరి వర్గంగా ఆధిపత్యం సాధించేందుకు రాజకీయ పార్టీల బరిలో వ్యూహాత్మక ఎత్తిగడ్డలతో పచ్చగడ్డి వేస్తే బగ్గుమనేలా కత్తులు దూసుకున్న చందంగా కొనసాగిన చింతకాని మండల రాజకీయ చిత్రం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్ర రాజకీయాల్లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును పాలనా పరంగానే కాకుండా రాజకీయ ఎత్తులు వేయడంలో దిట్టగా ప్రశంసలు పొందే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వేసిన చదరంగపు ఆటలో బలమైన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీకి కొండంత అండగా బలమైన నాయకుడిగా ఉన్న పెంట్యాల పుల్లయ్య హస్తం గూటికి చేరువ కావడంతో చింతకాని మండలంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా చర్చ నీయాంశంగా మారింది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో కీలక భూమిక పోషించిన పుల్లయ్య వద్ద అనుచరునిగా శిష్యరికం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు డిప్యూటీ సీఎం ముఖ్య అనుచరుడు కూరపాటి కిషోర్ కాంగ్రెస్ పార్టీ కి గడిచిన నాలుగు ఎన్నికల్లో మండలంలో క్రియాశీలక పాత్రను పోషించాడు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్న క్రమంలో మండలంలోని... గ్రామంలో జరిగిన సంఘటన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య రాష్ట్ర వ్యాప్త చర్చగా మారడంతో పాటు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకత్వం పెంట్యాల పుల్లయ్యకు మద్దతుగా గ్రామానికి వచ్చి మరీ భరోసాను కల్పించడం తెలిసిందే. అప్రతిహాస విజయాలను సొంతం చేసుకుంటూ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి ఆధిపత్యం సాధించే దిశగా వ్యూహాత్మక ఆలోచనలకు కార్యరూపంలోకి తీసుకువచ్చారు అని చెప్పవచ్చు. నియోజకవర్గంలో ప్రధానంగా బలమైన కమ్మ సామాజిక వర్గాన్ని ఈ సామాజిక వర్గంలో ప్రతిపక్ష పార్టీలలో ఉన్న బలమైన నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ గూటికి తీసుకువచ్చేందుకు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు పార్టీలో చేర్చుకున్న భట్టి విక్రమార్క ఆ క్రమంలోనే అన్ని మండలాల్లో వ్యూహాత్మక పావులను కదుపుతున్నారు. దీనిలో భాగంగానే నిబద్ధత రాజకీయ విధానం కలిగిన పెంట్యాల పుల్లయ్య ను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ఇటీవల కాలంలో జరిగిన పరిణామాలు సత్ఫలితాన్ని ఇవ్వడం తెలిసిందే. కాగా కొత్త పాత నాయకుల కలయికలతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నెలకొన్న అంతర్ మదనాన్ని ఆవేదనలను చల్లారిచేందుకు కూడా ఆయన వ్యూహాత్మకంగానే అభివృద్ధి కమిటీల పేరుతో కమిటీలను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాల అభివృద్ధి బాధ్యతలను అప్పగిస్తుండడం భట్టి విక్రమార్క ఆలోచనలో ఒక అడుగు మాత్రమే. గడిచిన రెండు ఎన్నికల్లో ముదిగొండ చింతకాని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు పై సందిగ్ధత కొనసాగిన క్రమంలో ప్రస్తుతం చింతకాని మండలంలో ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వాలను పార్టీలో చేర్చుకోవడం ద్వారా మండలాన్ని హస్తగతం చేసుకునే వ్యూహం కొనసాగుతోంది. ఇటీవల అనంతసాగర్ లో నూతలపాటి వెంకటేశ్వరరావు ద్వారా పెద్ద ఎత్తున నందిని విక్రమార్క సమక్షంలో చేరికల సందర్భంగా జరిగిన వివాదాన్ని పరిష్కరించేందుకుగాను స్వయంగా డిప్యూటీ సీఎం ఇరువర్గాలను పిలిపించు మరి సమన్వయం చేసి కలిసి పనిచేయాలని దిశా నిర్దేశించడం గమనించాల్సిన విషయం. ఇదే క్రమంలో మండలంలో తన అనుచరుడైన కూరపాటి కిషోర్ తో పాటు పార్టీలో చేరునున్న పెంట్యాల పుల్లయ్యను ఇరువురిని తీసుకొని స్వయంగా నాగిలిగొండ గ్రామానికి వెళ్లి పార్టీ కార్యకర్త రాజు ఇంటి వద్ద తన కార్యకర్తలతో కలిసి టీ తాగి గ్రామంలోని ప్రజల సమస్యలపై ఆరా తీసి కిషోర్ పెంట్యాల పుల్లయ్యలను పరోక్షంగా పార్టీ శ్రేణులకు ప్రజలకు పరిచయం చేయడం ఆయన రాజకీయ వ్యూహానికి మచ్చుతునక. ఇప్పటివరకు ఒక ఎత్తు ఇక నుండి మరో ఎత్తు అనే రీతిలో నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీని నిలపడంతో పాటు జిల్లా సమగ్రాభివృద్ధిలో కీలక భూమిక పోషించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనల కార్యరూపానికి కొత్తగా పార్టీలో చేరనున్న బలమైన నాయకులే వారదులుగా మారనున్నారని చెప్పకనే చెప్పవచ్చు.

### - పెంట్యాల కిషోర్ల మధ్య సయోధ్య కొనసాగేనా

చింతకాని మండలంలో గడిచిన రెండు దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టుగా ఉన్న నాయకత్వం ప్రస్తుతం కొత్త వారి చేరికలతో అసంతృప్తి జ్వాలలతో రగిలిపోతుంది. నిన్నటి వరకు తమ నాయకునికి వ్యతిరేకంగా పావులు కలిపి తమపై పెత్తనాలు సాగించి నిర్బంధాలను కల్పించిన వారు ఈరోజు కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరి అన్నితమే అన్నట్లు వ్యవహరిస్తున్న పరిస్థితులను ఆకలింపు చేసుకోలేని పరిస్థితులు నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల్లో అంతర్మదనంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే చింతకాని మండలానికి చెందిన కూ రపాటి కిషోర్ , పెంట్యాల పుల్లయ్య ల మధ్య రాజకీయ వైరుధ్యం నిన్నటి వరకు కొనసాగింది. ప్రస్తుతం పుల్లయ్య కాంగ్రెస్ గూటికి చేరడంతో కిషోర్ తోపాటు ఆయన అనుచరులు ఈ విపత్కర పరిస్థితిని ఊహించలేకున్నారు. గతంలో గురు శిష్యులు లాగా ఉన్న ఈ ఇరువురు విడిపోయి రెండు దశాబ్దాలు కాగా ప్రస్తుతం కలిసి అడిగేయాల్సిన పరిస్థితులు రావడంతో ఈ ప్రయాణం ఎలా సాగనున్నదా అనే అంశంపై నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ చర్చ జరుగుతోంది. ఇరువురికి సముచిత స్థానం కల్పిస్తానన్న అధినాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా తో ఏ మేరకు ముందడుగు వేస్తారు అనేది వేచి చూడాల్సిందే.

## స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా ... ఖానాపురం ప్రగతి స్కూల్



**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఖానాపురం ప్రగతి స్కూల్ విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తడి, పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం మరియు నిషేధించడం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. చిన్ననాటి నుంచే శుభ్రతపై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో పరిశుభ్రమైన పర్యావరణాన్ని నెలకొల్పడంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు.




## శానిటేషన్ పనుల్లో కొత్త పద్ధతి

### - వాకీటాకీలతో పర్యవేక్షణ, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు

### - డిప్యూటీ కమిషనర్



**మ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 19:**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈరోజు శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు శానిటరీ జవాన్లతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వాకీటాకీల సాఫ్ట్వేర్ను అప్డేట్ చేసి, వాటి ద్వారా పనుల మానిటరింగ్ విధానంపై పూర్తి వివరాలు అందజేశారు. డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 4.30 గంటలకు వాకీటాకీల ద్వారా అలర్ట్ పంపించి, ఉదయం 5.00 గంటలకల్లా జవాన్లు తమ తమ కేటాయించిన డివిజన్లలో రిపోర్ట్ చేయాలని ఆదేశించామని తెలిపారు. ఎవరు ఎక్కడ పని చేస్తున్నారు, ఎంతసేపు పనిచేస్తున్నారు, తమ డివిజన్లో ఉన్నారా లేదా అన్న విషయాలను ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. ఇకపై ఫోన్ ద్వారా పర్యవేక్షణకు బదులుగా వాకీటాకీల సాయంతో ఒకేసారి అందరికీ సమాచారం చేరేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. దీని వల్ల శానిటేషన్ పనులు మరింత సమర్థవంతంగా, కచ్చితత్వంతో జరుగుతాయని, పని సామర్థ్యం పెరగడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు. డివిజన్లో కిలోమీటర్ల మేర ప్రయాణ దూరం కూడా ఈ పద్ధతి ద్వారా స్పష్టంగా తెలుస్తుందని తెలిపారు. శానిటరీ జవాన్లు, ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్లకు రోజువారీ పనుల ట్రాకింగ్ వివరాలను చూపిస్తూ, ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నది డిప్యూటీ కమిషనర్ స్పష్టమైన ఆదేశం. విధుల్లో నిర్లక్ష్యం వహించిన పక్షంలో తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్స్ చేస్తూ...

### - సెప్టెంబర్ 22న చలో ఎస్పీడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్

**రఘునాధపాలెం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:**




సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ సంఘం యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 కేజీబీవీలను వేలాదిమంది వర్కర్లు, నాన్ టీచింగ్ వెట్టి పని చేస్తూ విద్యార్థిని విద్యాభివృద్ధికి దోహదపడుతున్న వర్కర్ల జీవితాల్లో వెలుగులు లేవన్నారు. ధ్రువరమైన బతుకులు బ్రతుకుతూ కనీస వేతనాలకు నోచుకోకుండా అక్కులు లేకుండా పనిచేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు 2016 సమాన పనికి సమానమేతో ఇవ్వాలని తీర్పించిన ఒకపక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది జీతాలు ఉంటూ అదే పని రోజుకు 12 గంటలు 14 గంటలు పని చేస్తున్న వీరికి మాత్రం 9750 జీతం ఇవ్వడం తగునా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, చిన్న ఉద్యోగులు పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఒక బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారా మాత్రమే తమ జీవితాలను మెరుగు చేసుకుంటారు ఆ వెలుగులోనే సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమాన్నికి జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి రేణుక శిరీష మరియమ్మ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజులలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### - ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్, ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వేలో భాగంగా ఖమ్మం జిల్లాలో 571 గ్రామాలలో ఇప్పటి వరకు 69 శాతం (30,434) మేరకు సర్వే పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 13,663 ఇండ్ల సర్వే ప్రక్రియ మరో వారం రోజులలో 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే పూర్తి చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అవుతాయన్నారు. దీనితో మరిన్ని ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవచ్చన్నారు. గ్రామ పాలన అధికారులు విధులలో చేరిన నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పర్యవేక్షణ చేసి, త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో లు, ఎంపీవో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూతనందించిన ఎస్‌బిఐటి

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి వీరభద్ర సుజిత్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత మే నెలలో వరంగల్ క్రాస్ రోడ్ లో జరిగిన ప్రమాదంలో సుజిత్ తండ్రి శంకర్రావు మృతి చెందటంతో విద్యార్థి చదువులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఓదార్చి, కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలియజేశారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంబిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యాన్ని ఇవ్వడానికి ఇటువంటి ఆలోచన చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేపు నాల్గవ తరగతి ఉద్యోగుల కార్యవర్గ సమావేశము

**ఖమ్మం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ, ఖమ్మం కార్యవర్గ సమావేశము 21న ఆదివారం ఉదయం 10గంటలకు జిల్లాశాఖ అధ్యక్షులు జి. బిక్కు అధ్యక్షతన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కో. ఆ. హౌస్ బిల్డింగ్, సొసైటీ కార్యాలయము ఇందిరానగర్ కాలనీ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా కార్యదర్శి కాంపాటి వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశమునకు అన్ని డిపార్టుమెంటుల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని తాలుక అధ్యక్ష,కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగరములోని అన్ని శాఖల నాల్గవ తరగతి ఉద్యోగులు , మహిళా ఉద్యోగులు అందరు ఈ సమావేశము విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## నేటితో ముగియనున్న డిగ్రీ .స్పాట్ అడ్మిషన్లు

**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:**

202526 వార్షిక విద్యా సంవత్సరానికి డిగ్రీప్రథమ సంవత్సరం లో దోస్త్ ద్వారా చేరే అభ్యర్థులకు నేటి తో అడ్మిషన్ల ప్రక్రియ ముగియనున్నదని ఎస్.ఆర్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహమ్మద్ జాకిరుల్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రైతులకు సరిపడా యూరియా అందించేది ఎన్నడూ..?

**- తక్షణమే రైతులకు సరిపడా యూరియా అందించాలి**

**- సిపిఎం డిమాండ్**



కరకగూడెం, ప్రభాతవార్త:

రైతులకు పండించిన పంటకు సరిపడా యూరియా అందడం లేదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ మండల కమిటీ సమావేశం కనితి రాము అధ్యక్షతన రేగళ్ల గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పంటలు ఎరువుల దశ దాటిపోతున్న ఎరువులు లేక పంటలు ఎలా పండించుకోవాలో అని రైతాంగం దిగాలు చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులపై తీవ్రమైన వివక్ష చూపిస్తుందని నెలలు గడిచిపోతున్న ఈ సీజన్ పంట కాలం పూర్తి నాటికైనా యూరియా వస్తుందో రాదో అనే నమ్మకం లేకుండా పోయిందని వారన్నారు. దీన్ని చూస్తేనే రైతుల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని ,ఇలాగే కొనసాగితే రైతులను కూడగట్టి ప్రత్యక్షంగా ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమరం కాంతారావు, చర్ప సత్యం, పదం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**



అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:

మండలంలో ఉన్నటువంటి 24 గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, ప్రత్యేక చొరవ తీసుకొని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పండుగ పూటైనా గ్రామాల్లో పారిశుద్ధం లేకుండా చూడాలని కోరారు.తెలంగాణా కు ప్రసిద్ధి గాంచిన పండుగ బతుకమ్మ,దసరా పండుగ కావున గ్రామాల్లోకి బంధువులు అధిక సంఖ్యలో వస్తారని,అధిక సంఖ్యలో ప్రజలు బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటారని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా,అంటువ్యాధులకు వైరల్ ఫీవర్లకు గురికాకుండా పరిశుభ్రంగా లేని ప్రాంతాలను శుభ్రం చేసి అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు చేసి పండగ వాతావరణానికి ఎటువంటి భంగం కలగకుండా ప్రత్యేక బాధ్యతతో నడుపాయాలను 2 .3 రోజులల్లోనే సమకూర్చాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ అధికారులను డిమాండ్ చేశారు.లేని ఎడల మండలంలోని కలిసి వచ్చే పార్టీలతో గ్రామ పంచాయతీల ముందు పెద్ద ఎత్తున ఈనెల 24వ తారీకున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## కామర్స్ లెక్చరర్‌కు ఘన సన్మానం




మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 :

మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనియేస్తున్న కామర్స్ లెక్చరర్ గుండుబిల్లి రామ తిరుపతిని ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య ఆధ్వర్యంలో లెక్చరర్లు శుక్రవారం కళాశాల సెమినార్ హాల్ నందు ఘనంగా సన్మానించారు. ఈనెల 30న కామర్స్ లెక్చరర్ జి.రామ తిరుపతి పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా కళాశాలల్లో సన్మానోత్సవ సభ ఏర్పాటు చేసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డాక్టర్ కృష్ణ, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిప్పన సిద్దులు, భద్రాచలం, ఇల్లందు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ జాన్ మిల్టన్, గోపీ, డాక్టర్ బి. శ్రీనివాస్, వాలియా, రమేష్ బాబు, భాస్కర్‌రావు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# అన్ని రకకాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**-కొత్త అభివృద్ధి పనులుకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలి.**

**-పినపాక నియోజకవర్గం పీఆర్ ఇంజనీరింగ్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 :

అన్ని రకాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్ హౌజ్ నందు పినపాక నియోజకవర్గంలోని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులతో పినపాన ఏజెన్సీలోని ఏడు మండలాల్లో 1283 వర్క్‌లు రూ.167.60 కోట్ల వ్యయంతో జరుగుతున్న జరగబోయే పలు రకాల అభివృద్ధిపనులపై ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా అభివృద్ధిపనులకు ప్రతి పాదనలు తయారు చేసి అందజేయాలన్నారు. అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి తీసుకు వచ్చి పనులు పూర్తి చేస్తానని అన్నారు. తొలుత ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న పలురకాల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో పీఆర్ ఈఈ సత్యనారాయణ, డీఈలు వెంకటేశ్వర్లు, రామనాథం, ఏఈలు వంశి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వాస్తవలాభాలు ప్రకటించాలి

**- కార్మికులకు 35 శాతం వాటాను ప్రకటించాలి**

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 :

సింగరేణి సంస్థ వాస్తవ లాభాలు వెంటనే ప్రకటించి అందులో 35శాతం వాటా కార్మికులకు అందజేయాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ జీఎం ఆఫీస్‌వద్ద నిర్వహించిన గేట్‌ధర్నా విజయవంతమైందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచి సెక్రెటరీ మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, ఆఫీస్ బేరర్స్ ఏ.సురేందర్, ఆవుల నాగరాజు, జి. గంగాధర్‌రావు, జి.శ్రీనివాసరావు, రవికుమార్, సాయి ప్రకాశ్ చారి, సతీష్, నారాయణ, నాగేశ్వర్‌రావు, నరహరి, హిమాముద్దీన్ పాల్గొన్నారు.




## వృద్ధాశ్రమంలో న్యాయ చైతన్య సదస్సు

ఆశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19 :



మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ కోర్ట్ న్యాయమూర్తి కంభపు సూరిరెడ్డి సీతారాంపురం గ్రామంలోని మానవీయ వృద్దుల ఆశ్రమాన్ని గురువారం సాయంత్రం సందర్శించారు మణుగూరు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలోన్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వృద్దులతో మాట్లాడారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వృద్దులకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.పిల్లలు తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రేమాభిమానాలను కలిగి ఉండాలన్నారు.మానవీయ సంబంధాల్లోనే సుఖసంతోషాలు ఇమిడి ఉంటాయనే సత్యాన్ని అందరూ గుర్తించాలన్నారు. వృద్దులకు పాలు, పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఆశ్రమం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి రమేష్ బాబు,కమటం వెంకటేశ్వరరావు న్యాయమూర్తిని సన్మానించారు.లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, మణుగూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవికుమార్, న్యాయవాదులు సరస్వతి, మధుసూదన్ పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ,సశక్త్ పరివార్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 19:



మహిళలు,పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలందించే నేపథ్యంలో స్వస్త్ నారీ,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మణుగూరు శిశు వైద్యురాలు సుప్రియ తెలిపారు.మండల పరిధిలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలతో మహిళల,పిల్లల సాధికారతే లక్ష్యంగా స్వస్త్నారీ,సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంతో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు శృతి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 19:

నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేడు మండలంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు మండల కేంద్రం పినపాక గ్రామపంచాయితీ రైతువేదిక లో ఉపాధి హామీ కూలీలకు పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం కోరారు.

# ఆదివాసి బచావో లంబాడ హటావో అనే నినాదాలతో బైక్ ర్యాలీ

**- లంబాడ బంజారా, సుగాలీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్**

గుండాల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :





ఆదివాసి బచావో లంబాడ హటావో అనే నినాదంతో ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆదివాసి జండాను ఊపి భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వేపల గడ్డ గ్రామ సమీపంలోని అరేం వారి ఇల వేల్పు శ్రీ పగిడిద్ద రాజు గద్దెల నుండి ప్రారంభించారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలి అంటూ నినాదాలతో మండల కేంద్రానికి ర్యాలీ చేరుకొని గుండాల మండల సీనియర్ అసిస్టెంట్ కబ్బాకుల రవి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం గుండాల అంగడి ప్రాగాణంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు ఆదివాసి జె ఏ సి కమిటీ గుండాల మండల కన్వీనర్ పూనెం రమణ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు మైపతి అరుణ్ కుమార్, ఆదివాసి 9 తెగల సమన్వయకర్త రాష్ట్ర అధ్యక్షులు జేఏసీ రాష్ట్ర చైర్మన్ చుంచ రామకృష్ణ ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబోయిన చంద్రయ్య దొర పాల్గొని మాట్లాడుతూ, లంబాడాల దగ్గర ఎటువంటి ఆధారాలు లేకున్నా దొడ్డి దారిన వచ్చి ఎస్టి ఫలాలను కాజేస్తున్నారని, 1950 ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నందు సుగాలిలు లు ప్రకాశం, గుంటూరు జిల్లాలో మాత్రమే ఉండేవారు. లంబాడీలు లేరు అని అన్నారు. 1956ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సుగాలీ లు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో లంబాడీలు డీనోట్ పై ట్రైబల్స్ గా మాత్రమే పేర్కొన్నారు.ఎస్టి హోదా లేదు. 1976భారత పార్లమెంట్ అమెండ్మెంట్ యాక్ట్ 108 నందు. భారతదేశ వ్యాప్తంగా పార్లమెంట్ మరియు లోక్ సభ ఎస్సీ ఎస్టీ సీట్లను పెంచుట కొరకు చర్చ జరిగింది. ఏదైనా కులం ఒక ప్రాంతంలో ఉండి వేరొక ప్రాంతంలో అదే కులంలో లేక పోతే ఆ కులాల ను తొలగించుట జరిగినది.ఇది యావత్ భారతదేశం మొత్తం మీద. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు లంబాడాల ను కలుపుటకు నోటిఫికేషన్ లేదు, ప్రజా అభిప్రాయ సేకరణ లేదు, లోక్ సభ, రాజ్యసభ నందు చర్చ లేదు కమిషన్ రిపోర్టు లేదు. కానీ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జివో:149 ద్వారా కలిపినట్లు చూపిస్తుంది.ఇది ఎలా సాధ్యం అని వారు మండిపడ్డారు. 2003 లో సుగాలి ,బంజారా, లంబాడాలను కలిపినట్లుగా మరల చూపించారు. లంబాడాలను 1976 లోనే కలిపినట్లయితే మరల కలపవలసిన అవసరం ఏం వచ్చింది అని ప్రశ్నించారు? కానీ ఇక్కడ కూడా ఆర్టికల్ 342 ప్రకారంగా లీగల్ ప్రాసెసింగ్ జరగలేదు. ఏ పార్లమెంటు బిల్ లో మిమ్మల్ని కల్పినట్లు ఉందో చూపించాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా విచ్చలవిడిగా వలసలు పెరిగాయి: 1971లో ఆదివాసిలు 2,85,226 లంబాడాలు1,32,464 1981 లో ఆదివాసీలు3,59,799 లంబాడాలు11,58,342 1991 లో ఆదివాసి 4,56,496 లంబాడాలు16,41,897 ప్రస్తుతానికి 2021ఆదివాసులు9 లక్షలు పైన లంబాడాలు40 లక్షలు ( సుమారు) దీనిని బట్టి ఎస్టీ రిజర్వేషన్ కోసం ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఓసి,బిసి లంబాడాలందరూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోకి చొరబడి వచ్చినారని స్పష్టంగా తెలుస్తుంది అని ఆరోపించారు. లక్షలు లక్షలు ఎలా పెరుగుతారు అని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి జేఏసీ రాష్ట్ర సెక్రటరీ కోడెం వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సనప విష్ణు, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు బట్ట కనకరాజ్, తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సనప కోటేశ్వరరావు, ఆధార్ సొసైటీ రాష్ట్ర సెక్రటరీ కుర్సం సీతారాములు, సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వసంత్ . సుదర్శన్ గోగ్గేల సుధాకర్, తెల్లం కిరణ్ ప్రజాపంథా నాయకులు పూనేం మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సమస్యలపై మంత్రులను కలిసిన బిషప్ కౌన్సిల్..

ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:





క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బిషప్ కౌన్సిల్ ప్రెసిడెంట్ విక్రం పాల్ ఆధ్వర్యంలో పలువురు మంత్రులను కలిసి విన్నవించారు. రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ లను హైదరాబాదులోని వారి నివాసాలలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. నిత్యం క్రైస్తవులు ఎదుర్కొంటున్న బరియల్ గ్రౌండ్, కమ్యూనిటీ హాల్, ఫ్రీజర్ బాక్స్, చర్చిల నిర్మాణం, నిర్వహణ సడలింపు సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన మంత్రులు వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఇల్లెందుకు చెందిన రాష్ట్ర బిషప్ కౌన్సిల్ ఈసి సభ్యులు, తాళ్లూరి రత్న ప్రభు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సహాయక కార్యదర్శి బిషప్ ఏసుపాదం, తెలంగాణ ఆర్గనైజర్ బిషప్ దేవకృప ఫ్రాన్సిస్, పొలిటికల్ వింగ్ చైర్మన్ ఆర్‌ప పాల్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సాహితీ ప్రెషర్స్ డే వేడుకలు

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:







పట్టణంలోని సాహితి జూనియర్ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలు అంబరాన్ని అంటాయి. శుక్రవారఉ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సింగరేణి స్కూల్ ఉపాధ్యాయులు శ్బొద్దుల శ్రీనివాసరావు , సినియర్ రచయిత, సామాజిక వేత్త చాగంటి కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుమాట్లాడుతు కష్టపడితే ఏదైన సాధించవచ్చని, క్రమశిక్షణలో కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత స్థాయి కి చేరుకోవాలని సూచించారు. అతిథిగా విచ్చేసిన చాంగటి కృష్ణమూర్తి విద్యార్థులకు సెలఫోనును తయారుచేసింది, జ్ఞానాన్ని పెంచడానికి కాని, నేటియువత దాని అవసరాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారని, అలా కాకుండా మంచి మార్గంలో విద్యార్థులు నడవాలని తెల్పారు, సాహితి కళాశాల డైరెక్టర్ నాగిరెడ్డి విద్యార్థులకు చదువుకు పేద, ధనిక అనే తేడా ఉండదు అని ఎవరు కష్టపడి చదివితే వారి సొంతం అవుతుందని తెల్పారు. అలాగే మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డుతో పాటు నగదు పురస్కారం కూడా అందజేసారు, నాగిరెడ్డి దంపతులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొద్దుల శ్రీనివాస రావుని,చాగంటి కృష్ణమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపడి రాంబాబుగారు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రక్తదాన శిబిరం నిర్వహించిన బిజెపి..

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్దనున్న పెన్షనర్స్ భవన్ లో బిజెపి మండల అధ్యక్షుడు బట్టు రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. పక్షం రోజులుగా జరిగే సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛభారత్, రక్తదాన శిబిరాలు, మారథాన్, దివ్యాంగులకు, మాజీ సైనికులకు, ప్రభుత్వ పురస్కార గ్రహీతలను సన్మానించే కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సుచిత్ర, నాయకులు మహేష్, సునీత, శ్రీను, గోపికృష్ణ, నాగరాజు, శ్రీనివాస్, శివకృష్ణ, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన తప్పనిసరి

**- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా**

**- జిల్లా ఎస్పి రోహిత్ రాజు**

ఇల్లందుటౌన్, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:



సైబర్ నేరాల పట్ల ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి బి. రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం ఇల్లందు డిఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పి సందర్శించారు. సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎలాంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలన్నారు. భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి, కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, కొమరారం, ఇల్లందు, టేకులపల్లి ఎస్ఐలు నాగుల్ మీరా, సూర్య, హసీనా, రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెహెందీ పోటీలు

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్యూటీ కోర్స్ నిర్వహణలో భాగంగా విద్యార్థులకు శుక్రవారం మెహెందీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థినీ విద్యార్థుల్లో అనూహ్యస్పందన వచ్చింది. ఈ



సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత మాట్లాడుతూ కళ్ళానైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని, వృత్తి పరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందితే జీవనోపాధితో పాటు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. మెదటి బహుమతిని 8వ తరగతి విద్యార్థి యస్‌కె రింషా, ద్వితీయ బహుమతి 10వ తరగతి విద్యార్థి యస్‌కె సుమన్య, తృతీయ బహుమతిని 10వతరగతికి చెందిన ఎన్ మానస గెలుపొందగా వీరితో పాటు మరో ఇద్దరు అబ్బాయిలు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యూటీ కోర్స్ ఇంచార్జి యాకూబ్బీ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త): అశ్వారావుపేట కాంప్లెక్సు నుండి జిల్లా స్థాయి ఉత్తమఉపాధ్యాయునిగా అవార్డు పొందిన వలపర్ల బాబూరావు, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన బివి సత్యనారాయణ లను స్థానిక



ప్రాథమిక పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ ఇష్టపడి పనిచేస్తే గుర్తింపు దానంతట అదే వస్తుందని అశ్వారావుపేట కాంప్లెక్సు లోని ఉపాధ్యాయులందరూ ఇష్టంతో పనిచేస్తారని విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలికితీయడంలో సమన్వయంతో పనిచేస్తారని ఈ విషయం ఉన్నత పాఠశాలలో చేరిన 6వ తరగతి విద్యార్థులను పరిశీలిస్తే తేటతెల్లమవుతుందని అన్నారు. ఇదేవిధంగా పనిచేయాలని 5వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కాంప్లెక్సుకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు లోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ క్రీడల్లో బిసి బాలుర విద్యార్థుల ప్రతిభ

### జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త): జోనల్ స్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో స్థానిక బిసి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. దమ్మపేట మండలంలో జరిగిన జోనల్ గేమ్స్‌లో పాల్గొన్న బిసి బాలుర విద్యార్థులు అండర్ 17 కబడ్డీకి నలుగురు విద్యార్థులు, ఖోఖోకి ఒక విద్యార్థి, అండర్ 14 కబడ్డీకి ముగ్గురు విద్యార్థులు, అండర్ 17 అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల పరుగు పందెంలో కె రోహిత్ థర్డ్ ప్లేస్, హై జంప్‌లో డి మిచెల్ థర్డ్ ప్లేస్‌లో నిలిచారని వీరు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనన్నుట్లు ప్రిన్సిపల్ తెలిపారు.



## నారాయణపురంలో పోషకాహార పరిరక్షణ కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త): వ్యవసాయ కళాశాల దత్తత గ్రామం అయిన నారాయణపురంలో శుక్రవారం జాతీయ సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ వారి సహకారంతో "స్మార్ట్ టూల్స్ తో పోషకాహార జాగ్రత్తలు !! ఆరోగ్య




పరిరక్షణ" అనే అంశంపై డాక్టర్ జంబమ్మ వర్క్ షాప్ నిర్వహించారు. పోషకాహార లోపాలు, వాటిని సరి చేసే విధానాలు, సమతుల్య ఆహారం, ఎదుగుదలకి కావాల్సిన పోషకాహారం, శాకాహార ఆహారపు అలవాట్లు మొదలగు అంశాలు మీద అవగాహన కల్పించారు. శరీర బరువు, ఎత్తు, కండర ద్రవ్యరాశి, ఎముకల ద్రవ్యరాశి మొదలగు ముఖ్యమైన సూచికల గురించి అవగాహనే కాకుండా వాటిని అక్కడున్న మహిళలు, పిల్లలకి పరీక్షి ంచి తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగాంజలి, శ్రీనివాస్, కృష్ణ తేజ్వరాస్నీ రాణి, సిడిపిఒ కె ముత్తమ్మ, అడిషనల్ సీడీపీఓ, ఎమ్ అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పెండిరగ్ వేతనాలు చెల్లించాలి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త): మండలంలో గ్రామ పంచాయతీ కార్మికుల మూడు నెలల పెండిరగ్ వేతనాలు చెల్లించాలని, సిబ్బంది అందరిని రెండవ పిఆర్సి లోకి తీసుకువచ్చి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల




అర్జున్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామాలలో సర్వం త్యాగం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తుంటే వేతనాలు మాత్రం మూడు నెలలు నాలుగు నెలలు పెండిరగ్లో పెట్టి కార్మికులను పస్తులతో మాడ్చుతున్నారని అన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు వెంకటప్పయ్య, కార్యదర్శి వినోద్, నాయకులు ముత్యాలరావు, రామారావు మహేష్ వెంకయ్య, విజయ్, కన్నారావు, సీతారాములు, మంగరాజు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గూడూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త: గృహిణులుగా నిత్యం శ్రమించే మహిళలు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు రాంబాబు, నవత కోరారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తీగలవేణి పిహెచ్‌సిలో నిర్వహించిన ప్రత్యేక వైద్యశిబిరంలో పాల్గొన్న మహిళలతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను విధిగా పాటించాలని, స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో గర్భిణీ స్త్రీలకు, ఇతర స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడంతో పాటు రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు.




## ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెచ్చిన వ్యక్తి కత్తి నెహ్రూ...

### కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కృష్ణ మోహన్ రావు.

### ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం.!

తిరుమలాయపాలెం, సెప్టెంబర్19(ప్రభాత వార్త): ఎందరో విద్యార్థుల్లో మేధాశక్తిని పెంచి,బావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ఆదర్శ ప్రధానోపాధ్యాయుడు కత్తి నెహ్రూ అని తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కృష్ణమోహన్ రావు అన్నారు.మండలంలోని పైనంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు కత్తి నెహ్రూ పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని తెలిపారు.క్రమశిక్షణ కలిగిన ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగాసామాజిక ఉద్యమాల్లో పాల్గొని రాణించిన ఘనత నెహ్రూకే దక్కిందని కొనియాడారు.1996 లో నిరుద్యోగిగా ఉన్న సమయంలోనూ నిరుద్యోగ సంఘానికి అధ్యక్షులుగా!!!నాయకత్వం వహించి నాటి కలెక్టర్లను అడ్డగించి 461 మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించడం నెహ్రూ చేసిన పోరాట ఫలితమనేని తెలియజేశారు.ఉద్యోగం సాధించిన తొలినాళ్లలో మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయ వృత్తి చేపట్టి ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా చేసి తనదైన ముద్ర వేశారని వెల్లడించారు.ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని,అంకిత భావంతో ఉపాధ్యాయునిగా పనిచేసిన నెహ్రూ ఇదే ఉత్సాహంతో పదవి విరమణ అనంతరం ప్రజా సేవకు అంకితం కావాలని,భవిష్యత్ లో మరెన్నో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం కత్తి నెహ్రూ,విజయకుమారి దంపతులను ఉపాధ్యాయ బృందం గజమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు,యూటిఎఫ్,టిపిటిఎఫ్ బాధ్యులు రవిబాబు,కేశ్యా,వెంకట్రాములు,పార్థసారథి,లక్ష్మయ్య,ప్రసాద్,వసంత్,పార్థసారథి,ఆయుష్ వైద్యులు విటి దాస్,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.






# యూరియా కూపన్ల కోసం బారులు తీరిన రైతులు

**తోపులాటలో సొమ్మసిల్లిన ఏవో4014 కూపన్లు జారీ**

**సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన అధికారులు**

*కారేపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

యూరియా కట్టల కోసం రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. సాగుచేసిన పంటలు ఏపుగా ఎదిగే తరుణంలో పంటల దిగుబడుల కోసం రైతులు అధిక మొత్తంలో యూరియాను వినియోగిస్తారు.యూరియా కోసం ఇప్పటి వరకు పురుష రైతులుమాత్రమే క్యూలైన్లలో బారులు తీరుతున్నారు. తాజాగా మహిళా రైతులు పెద్ద



ఎత్తున సొసైటీ వద్ద బారులు తీరారు. యూరియాకు కొరత లేదని, రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వం చెబుతున్నా..మరో పక్క రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతూనే ఉన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల సొసైటీ కి సోమవారం 890బ్యాగుల యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు తెల్లవారుజాము నుంచే సొసైటీ వద్దకు



వద్దకు చేరుకున్నారు. క్రమంగా రైతులు సంఖ్య పెరగటంతో కేంద్రం వద్ద తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. సింగరేణి మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం కార్యాలయం, జిన్నింగ్ మిల్లు ప్రాంగణంలో యూరియా బస్తాల పంపిణీ కొరకు కూపన్లు ఇస్తున్నారనే సమాచారంతో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కిలోమీటర్ల మేర బారులు తీరారు మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్ చుట్టూ గుమిగూడడంతో ఏవో సొమ్మసిల్లి పడిపోయారు. ఈ క్రమంలో అక్కడ తోపులాట చోటు చేసుకుంది. అప్రమత్తమైన అధికారులు ఏవోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు పరిస్థితి ఉద్రిక్తంగా ఉండడంతో పోలీసులు జోక్యం చేసుకొని చేసుకొని రైతులకు కూపన్ల పంపిణీ చేశారు.4014మంది రైతులకు కూపన్లు ఇచ్చి ఆయా పంచాయతీల పరిధిలో గల రైతు వేదికల వద్ద పంపిణీ



చేసేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు.కారేపల్లి లో కూపన్ల ప్రకారం రైతులకు శనివారం యూరియా కట్టలు పంపిణీ చేయనున్నారు. రైతులకు ఇబ్బందులకు కలగకుండా ఆయా పంచాయతీల పరిధిలో గల రైతు వేదికల వద్ద యూరియా కట్టల పంపిణీకి సంబంధిత ఏఈఓ ద్వారా అందజేసేందుకు సమయతమవుతున్నారు.సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన అధికారులుకారేపల్లి లో యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న అధికారులు సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దనసరి పుల్లయ్య, వైరా ఏడిఏ కరుణ శ్రీ. యూరియా పంపిణీ, కూపన్ల జారీ విషయమే చర్చించారు. సింగరేణి మండలం లో అదనంగా రైతు వేదికలలో యూరియా విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు. వారు తెలిపారు.

# 22న చలో ఎస్పీడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

*కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్(టి యు సి ఐ)ఆధ్వర్యంలో కామేపల్లి మండలం పాత లింగాల కేజీబీవీ వశ్శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వర్కర్లను ఉద్దేశించి జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుల అశోక్,సంఘ అధ్యక్షులు జ్యోతి మాట్లాడుతూఈ నెల 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చే యాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర వ్యాప్తంగా 475



కేజీబీవీలను వేలాదిమంది వర్కర్లు, నాన్ టీచింగ్ వెట్టి పని చేస్తూ విద్యార్థిని విద్యాభివృద్ధికి దోహదపడుతున్న వర్కర్ల జీవితాల్లో వెలుగులు లేవని,దుర్భరమైన బతుకులు బ్రతుకుతూ కనీస వేతనాలకు నోచుకోకుండా హక్కులు లేకుండా పనిచే యించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు 2016 సమాన పనికి సమానమేతో ఇవ్వాలని తీర్పించిన ఒకపక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది జీతాలు ఉంటూ అదే పని రోజుకు 12 గంటలు 14 గంటలు పని చేస్తున్న వారికి మాత్రం 9750 జీతం ఇవ్వడం తగునా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్,చిన్న ఉద్యోగులు పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఒక బలమైన పోరాటాలు,ఉద్యమాలు ద్వారా మాత్రమే తమ జీవితాలను మెరుగు చేసుకుంటా రని ఆ వెలుగులోనే సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమాన్నికి జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో అకౌంటెంట్ జ్యోతి,ఏఎన్ఎం నాగేంద్ర, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి ్మ, అనిత, సునీత,ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి

*కారేపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని కోరుతూ సెప్టెంబర్ 22న చలో ఎస్పీడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు సి ఐ సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ అన్నారు.తెలంగాణ ప్రగతిశీల కస్తూర్బా గాంధీ విద్యాలయాల కేజీబీవీ నాన్ టీచింగ్,వర్కర్స్ అసోసియేషన్. కారేపల్లి కస్తూరిబావిద్యాలయంలో లంచ్ బ్రేక్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.కారేపల్లి మండల కేంద్రంలో గల కేజీబీవీ దగ్గర శుక్రవారం రోజున స్పెషల్ అధికారి ఝాన్సీ సౌజన్య యూనియన్ నాయకులు కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్భంగా. వర్కర్లను ఉద్దేశించి అశోక్ మాట్లాడుతూ సెప్టెంబర్ 22న కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు కనుగుణంగా పోస్టులు భర్తీ చేయాలని, అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వర్కర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 కేజీబీవీలను వేలాదిమంది వర్కర్లు, నాన్ టీచింగ్ వెట్టి పని చేస్తూ విద్యార్థిని విద్యాభివృద్ధికి దోహదపడుతున్న వర్కర్ల జీవితాల్లో వెలుగులు లేవన్నారు. కనీస వేతనాలకు నోచుకోకుండా పనిచేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వాలకు తీరు పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు 2016 సమాన పనికి సమానమేతో ఇవ్వాలని తీర్పించిన ఒకపక్క ప్రభుత్వ హాస్టల్లో పర్మినెంట్ వర్కర్లకు వేలాది జీతాలు ఉంటూ అదే పని రోజుకు 12 గంటలు 14 గంటలు పని చేస్తున్న వీరికి మాత్రం 9750 జీతం ఇవ్వడం తగునా అని ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, చిన్న ఉద్యోగులు పాలకవర్గ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఒక బలమైన పోరాటాలు, ఉద్యమాలు ద్వారా మాత్రమే తమ జీవితాలను మెరుగు చేసుకుంటారు ఆ వెలుగులోనే సెప్టెంబర్ 22న చలో ఎస్పిడి కార్యక్రమాన్నికి జిల్లాలో పనిచేస్తున్న వర్కర్లు నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ టి యు సి ఐ ఏరియా కార్యదర్శి సక్రు కేజీబీవీ సిబ్బంది సుధారాణి విజయలక్ష్మి ్మ చంద్రమ్మ కమలి . మరియమ్మ సుజాత తిరపమ్మ శైలజ తదితరులుపాల్గొన్నారు..

## పలు వాహనాలకు జరిమానా..

*!వైరా రూరల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*

మండల పరిధిలో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు.ఎస్సై పవన్ మాట్లాడుతూ రాంగ్ రూట్ లో ప్రయాణం చేసేవారి పై పోలీసులు గస్తీ కాసి జరిమానా విధించారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో చాలా వరకు రాంగ్ సైడ్ డ్రైవింగ్ కేసులే కావడంతో ట్రాఫిక్ నిబంధనలను పాటించిన వారిపై చర్యలు తీసుకుంటాము అన్నారు. పట్టు పడిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి జైలుకు పంపనున్నారు.వాహనదారుల పెండింగ్ చలానాలు కట్టాలి. మద్యం సేవించి,నెంబర్ ప్లేట్లు లేకుండా ఎవరైనా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు..




## కారేపల్లి దీని పి హెచ్ సి ని సిహెచ్సి గా ఏర్పాటు చేయాలి

*కారేపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త*



ప్రజా అవసరాల దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చడంతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో మరొక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వీ రాకేష్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరోమణిలు అన్నారు. కారేపల్లి లో శుక్రవారం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వైద్య పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి గ్రామాలలో దోమలు నివారణకు బ్లీచింగ్ పౌడర్ పాగింగ్ చర్యలు చేపట్టాలన్నారు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని, ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్ల ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్ నేను శోభ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు డివిజన్ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ స్వాతి పాల్గొన్నారు.

## మాడ్రాన్ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా అరెం

*కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*





మాడ్రాన్ కబడ్డీ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా కామేపల్లి మండలం కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెం రవి నియమితులయ్యారు. ఈ మేరకు అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కుంభం రామిరె డ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజే శారు.రవి నియామకం పట్ల క్రీడాకారులు, క్రీడా అభిమానులు,విద్యార్థులు,యువజ నులు,అధికారులు,ఉద్యోగులు, జిల్లా వా సులు హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఈసం రంగారా వు,ట్రెజరర్ గా అన్నపురెడ్డి కృష్ణ నియమి తులయ్యారు.తెలంగాణ రాష్ట్ర అసోసియే షన్ నిబంధనలకు అనుగుణంగా నడు చుకుంటామని ఈ సందర్భంగా జిల్లా అ ధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి రంగారా వు స్పష్టం చేశారు.అధ్యక్ష కార్యదర్శులు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షు లు రామిరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపా రు.విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం అన్నారు.తల్లిదండ్రులు పిల్లలను క్రీడల వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించాలని వారు కోరారు.

## కొత్త లింగాల కేంద్రంగా మరో పీహెచ్ సీ ని ఏర్పాటు చేయాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

కామేపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పి వై ఎల్, పి ఓ డబ్ల్యు నాయకుల బృందం సర్వే చేసి డాక్టర్లు ఎన్.చందన, శిరీష లతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి,పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ కామేపల్లిలోని ప్రభుత్వ ఆస్పటల్ రోగాల కు నిలయంగా మారిందని సరిపడా ప్రహరీ గోడ,గేట్ లేకపోవడంతో జంతువు లు పందులు కుక్కలు హాస్పటల్ ప్రాంగ ణంలో ఉన్నాయని వారన్నారు. ,హాస్పటల్ ప్రాంగణంలో వైద్య సిబ్బందికి సంబంధించిన మీటింగ్ హాల్ ను ఏర్పాటు చేయాలని, వాటితో పాటు ప్రహరీ గోడ,గేటు కూడా ఏర్పాటు చేయా ల డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గోవింద్రాల,పోనేకల్, బ ర్లగూడెం,బండిపాడు,పండితాపురం, లింగాల ప్రజలకు అందుబాటులో కొత్త లింగాల కేంద్రంగా పీహెచ్ సీ ని ఏర్పాటు చేయాలని అన్నారు. కామేపల్లి పీహెచ్ సీ ని సిహెచ్ సీ గా ఏర్పాటు చేసి 24 గంటలు ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. సీజన ల్ వస్తున్న వ్యాధులను అరికట్టేందుకు గ్రామాలలో దోమలు నివారణకు బ్లీచింగ్ పౌడర్,పాగింగ్ చర్యలు చేపట్టాల ని,గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస ప్రజలను కాపాడాలని,ఖాళీగా ఉన్న ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్ ఆశా వర్కర్ల,ఇతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రతాప్ నేని శోభ,పి ఇస్లావత్ రమేష్, ఇస్లావత్ స్వాతి పాల్గొన్నారు.

# ఈపి ఆపరేటర్లకు సింగరేణి శుభవార్త..

## - ఏఐటియుసి ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకున్న కార్మికులు

సత్తుపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సత్తుపల్లి జె.వి.ఆర్. ఓసి నందు ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన మీటింగ్ లో ఈ పి ఆపరేటర్ సోదరులకు ఎలాంటి వెకెన్సీ లతో సంబంధం లేకుండా వారి టైం బాండ్ అయిపోగానే డిటు సి, సి టు బిప్రమోషన్ గ్రేట్ వచ్చేటట్టుగా మేనేజ్మెంటో ఒప్పించి సర్క్యులర్ జారీ చేసిన సందర్భంగా ఉద్యోగులందరూ ఆనందోత్స వాలతోస్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ పిట్ కార్యదర్శి నరసింహ రావుల తోపాటుసూర్యప్రకాష, దమ్మలపాటి నరసింహారావు, ఉపేంద్ర చారి, బుగ్గ సుధాకర్, బాలసుబ్రహ్మణ్యం భారోత్



శ్రీనివాస్ రాంబాబు మురళి రామ్మోహన్ వినయ్ వెంకటేశ్వర్లు మహేష్ సంజీవరావు డానియల్ మురళినాగేశ్వరరావు మధు యాదవ్ రామకృష్ణ గౌడ్ రెడ్డి వసంతరావు ఇతర యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# కిష్టారంలో అభివృద్ధి పనులు పరిశీలించిన డాక్టర్ మట్ట...

సత్తుపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :

మండల పరిధిలోని కిష్టారం గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల కృషి ఫలితంగా సింగరేణి యాజమాన్యం నిధులతో మంజూరైన వివిధ అభివృద్ధి పనుల నిర్మాణాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం పనులు పరిశీలించారు. ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా కిష్టారం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆడిటోరియం, విద్యార్థులకు అదనపుగదులు, భోజన వసతి గది, వరద నివారణ గాను అంబేద్కర్ నగర్ నుంచి బీఈడీ కాలేజీ వరకు నూతనంగా నిర్మించిన సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు తీరును డాక్టర్ మట్టా దయానంద పరిశీలించారు. పై నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సింగరేణి అధికారులు కాంట్రాక్టర్లను సూచించారు. అనంతరం సమీపంలోని బీసీ



హాస్టల్ లో విద్యార్థులకు తయారుచేసిన భోజనాన్ని డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ పరిశీలించారు. ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్స్, మేస్చార్జీలు, పెంచడం జరిగిందని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు నాణ్యమైన అందించాలని ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ కు డాక్టర్ మట్టా దయానంద సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నరుకుల్లా అప్పారావు, ఉడత నేను అప్పారావు, నరుకుల్ల రవి గ్రామ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# పెండింగ్ వేతనాలు బిల్లులు చెల్లించాలి

## - మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా

కల్లూరు, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:

కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కార్మికుల జిల్లా కన్వీనర్ఏఐటీయూసీ నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కల్లూరు మండలంలో డిసెంబర్ నుంచి సెప్టెంబర్ నెల వరకు 50 లక్షల వరకు బిల్లులు వేతనాలు పెండింగ్ ఉందని వెంటనే అందించాలని లేనిచో దసరా సెలవులు తర్వాత కోడిగుడ్డు బంద్ చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నెల వేతనాలు ఐదో తేదీలోపు చెల్లించాలని బీమా సౌకర్యం, ఏకరూప దుస్తులు ,అందించాలని అదేవిధంగా పాఠశాల స్వీపర్లకు నేరుగా ఖాతాలలో



జమ చేయాలనికోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు , మధ్యాహ్నం భోజనంకార్మికులు సత్యవతి, వెంకటలక్ష్మి, రమాదేవి, అప్పమ్మ ,రేణుక అలివేలు, పాఠశాల స్వీపర్ల సంఘం మలేఖ, స్వరూప, మల్లయ్య, పిచ్చయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళల అభివృ ద్ధే ప్రభుత్వ ధ్యేయం

## - క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీలో ఎమ్మెల్యే

సత్తుపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



పురుషులతో దీటుగా మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకుఎన్నో సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నారని దీనిలో భాగంగా మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్ లను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 24 మంది మహిళలకు కుట్టు మిషన్ లు మంజూరు కాగా, 7 వార్డుల్లోని 16 మంది మహిళలకు ఇందిరమ్మే ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతులమీదుగా మహిళలకు కుట్టు మిషన్ లుఇందిరమ్మ పట్టాలను అందజేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూఇందిరమ్మ పాలనలో మహిళలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో ఇందిరా మహిళ భరోసా పథకం కింద 24 మంది క్రిస్టియన్ మహిళలకు ఒక్కొక్క మిషను పదివేల రూపాయలు విలువ చేసేది ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే నిరుపేదలైన 16 మంది కుటుంబాలకు ఇళ్ళ పట్టాలను అందజేశారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలందరూ శ్రద్ధతో



నేర్చుకొని ఉపాధి పొందాలని ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వం మహిళలు అభివృద్ధి చెందాలని వారికి రైస్ మిల్లు, పెట్రోల్ బంకులు, బస్సులు, తదితర అభివృద్ధి చెందటానికి ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. దసరా కానుకగా ప్రభుత్వం మహిళకు బతుకమ్మ చీరలో త్వరలో పంపిణీ చేయనున్నట్టు ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి ముజాహిద్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎస్సై అశోక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాది చెన్నారావు, ఎస్సిసి అధ్యక్షులు అలవాల కరుణాకర్, కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు, నరుకుల్లా అప్పారావు, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాదు, అనాధికారులు, ఆనాధికారులు, పాల్గొన్నారు.




# ద్వారకాపురి కాలనీ సమస్యలు పరిష్కరిస్తా...

## - డాక్టర్ మట్ట

సత్తుపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీలో వేళ్ళ తరబడి నెలకొని ఉన్న సమస్యలను గత బిఆర్ఎస్ పాలనలో పట్టించుకోలేదని గత వారం రోజుల నుంచి సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు, సింగరేణి అధికారులకు, విద్యుత్తు రెవెన్యూ శాఖల అధికారులకు లిఖితపూర్వకంగా ఇవ్వటం జరిగింది. కాలనీవాసుల సమస్యలను సానుకూలంగా స్పందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం పై కాలనీలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సింగరేణి బాంబ్ బ్లాస్టింగ్ల వల్ల దెబ్బతింటున్న ఇల్లు మరమ్మతులు, 33/11 కెవి విద్యుత్ వైర్లు, పేదలకు ఇందిరమ్మ ఇల్లు పట్టాలు సమస్యలను ప్రజల నుంచి విన్న డాక్టర్ మట్టా దయానందు సింగరేణి ప్రాజెక్టు అధికారి ఎన్వీఆర్ ప్రహ్లాదు, విద్యుత్ శాఖ డి ఈ రాములు, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ సంబంధిత శాఖల అధికారులకు వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ దయానంద కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కమల్ పాషా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడత నేని అప్పారావు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య పట్టణ కమిటీ సభ్యులు ద్వారకాపురి కాలనీ శాఖ కార్యదర్శి ఎర్రజల రాజశేఖర్ ఎండి గఫార్ ద్వారకాపురి కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మాతిపోగు సీమోను మంద నాగరాజు సూరయ్య మాణిక్యం తులసి శ్రీదేవి మహేష్ ఎస్కే కాశీయం రమణమ్మ రాజు వెంకటమ్మ సుశీల శ్రావణి సీతమ్మ సుబ్బలమ్మ రాములమ్మ దానియేలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# గంగారంలోమధుబాబు సహకారంతో వీధిలైట్ల ఏర్పాటు...

సత్తుపల్లి సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :



మండల పరిధిలోని గంగారం గ్రామంలో పలు వీధులలో వీధిలైట్లు లేక ఇబ్బంది పడుతున్నారు . సమస్యను గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మండల యువ కాంగ్రెస్ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు ) దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లడంతో తన సొంత ఖర్చులతో ఈ దిగువ తెలిపిన వీధులలో 450 వీధులైట్లను వేపించి వీధులకు వెలుగు ప్రసాదించాడు. గంగారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గంగారం గ్రామపంచాయతీ లో గట్టు బజార్ , చాకలి బజార్, చిన్న సెంటర్, తూర్పు బజార్, పాత హరిజనవాడ, యాదవ్ బజార్, నాచారం రోడ్డు, జలగం నగర్ 1, జలగం నగర్ 2, స్కూల్ వెనుక బజార్, గురుభట్ల గూడెం రోడ్డు, మసీదు రోడ్డు, ప్రకాష్ నగర్ కాలనీ ఊరు మొత్తం సొంత ఖర్చులతో450 వీధిలైట్లు వేయించడం జరిగింది. పంచాయతీలోని పై వీధులకు దాసరి మధుమోహన్ వీధిలైట్లు వేయించినందుకు ఆయనకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలకు నూరు శాతం విద్యార్థులు హాజరు కావాల్సిందే

## ఇంగ్లీషును ఇంకా ఇంప్రూమెంట్ చేయాల్సిన అవసరం ఉంది

## జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా వెల్లడి

## పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాల్సిందేనని జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి, రాజేశ్వరపురం ఉన్నత పాఠశాలలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేలకొండపల్లిలో ఉన్నత పాఠశాలను పరిశీలించగా 530 మంది విద్యార్థులకు 404 మంది 76 శాతం+ మాత్రమే పాఠశాలకు హాజరయ్యారు. అదే విధంగా రాజేశ్వరపురం లో 586 మంది కి 462 మంది 79 మంది హాజరయ్యారు. అలా కుదరదని నూరు శాతం హాజరు అయ్యేలా చూడాలని ఆమె ఆదేశించారు. వచ్చే నెలలో మరో మారు వస్తానని విద్యార్థులు అంతా హాజరు అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని ఆమె అధికారులకు చెప్పారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో విద్యావిషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంగ్లీషులో ఉన్న సామర్ధంను ఆమె స్వయంగా పరిశీలించారు. చదివించటంతో పాటు, బోర్డు పై వ్రాయించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. నాణ్యత పై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పై రాజీ పడొద్దని ఆమె చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారంను మాత్రమే అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం, భవిత కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. దివ్యాంగుల వద్దకు ఆమె వెళ్లి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అంతా హాజరు అయ్యేలా చైతన్యం కల్పించాలని చెప్పారు. విద్యార్థులు ఇంగ్లీషులో ఇంకా ఇంప్రూమెంట్ కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంగ్లీషు పదాలు వ్రాయించటం, నేర్పించటం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్. బషీరుద్దీన్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ పిలుపు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనిడివైఎఫ్ఐరాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్. బషీరుద్దీన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ 18వ మహాసభ జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ 1970 డిసెంబర్ 30 కేరళ తిరువనంతపురం లో ఏర్పడిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ, నిరంతరం విద్యార్థుల సమస్యల పట్ల పోరాటాలు సాగిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్నదని వారు చెప్పారు. అధ్యయనం పోరాటం లక్ష ్యంతో విద్యార్థులందరూ ముందుకు పయనించాలని వారు అన్నారు. అధ్యయనం అంటే పుస్తకాల చదువులే కాదని ప్రతి సమస్యను అధ్యయనం చేయాలని ప్రతి సమస్యను దాని మూలాలతో సహా పరిష్కారానికి పోరాడాలని వారు చెప్పారు. విద్యార్థులు అందరు మంచి నడవడికతో, ఉద్యమ స్పూర్తితో, సమస్యలను ప్రతిఘటిస్తూ, ముందుకు సాగాలని వారు చెప్పారు. అమరవీరుల ఆశయాల స్పూర్తితో పోరాడాలని వారు చెప్పారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నటువంటి నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రూ.8 వేల కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని, హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పెండింగ్లో ఉన్నటువంటి ఎనిమిది నెలలకు సంబంధించిన మెస్ బిల్లులు కాస్మోటిక్స్ ను వెంటనే విడుదల చేయాలనివారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి తప్పక గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకుడు కొమ్ము శ్రీను, బోనకల్ మండల నాయకుడు మర్రి సాయికుమార్, నాయకులు గోపి, రాము , ప్రవీణ్, మనీషా, సరిత మధు, రవి ,అఖిల్, శివ, విజయేంద్ర ప్రసాద్, గోపి, ని ఖిల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ,కూసుమంచి ఖమ్మం రూలర్ మండలాల నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి..

## తగినట్లుగా ఉపాధ్యాయులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోండి

## జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైనా జీళ్లచెరువు

## ఉన్నతపాఠశాల సందర్శనలో సూచన

*కూసుమంచి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త) :*

విద్యార్థుల హాజరు శాతం 90శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని జిల్లాపరిషత్ సీఈవో దీక్షారైనా అన్నారు. శుక్రవారం జీళ్లచెరువు ఉన్నతపాఠశాలను ఆమె ఎంఈవో బీవీ రామాచారి, ఎంపీడీవో రాంచంద్రరావుతో కలిసి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులనుద్దేశించి సీఈవో మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల హాజరుశాతం 75శాతం మాత్రమే ఉండడంతో ఆమె 90శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు తగినట్లుగా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ఏడవ తరగతి చదివే విద్యార్థుల ఆంగ్లభాషా సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదిలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆంగ్ల అక్షరాలన్నింటిని గుర్తించగలగాలి, మూడు అక్షరాల పదాలను చదవగలగాలి, రాయగలగాలి, దీని కొరకు నెల రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దాన్ని అనుసరించి 100శాతం కనీస సామర్థ్యాలు సాధించగలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీడీవో రామచంద్ర రావు, ఎంఈఓ బీవీ రామాచారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# మొక్కల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు

## ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

ప్రతీ పల్లెలో కూడ పచ్చటి వాతావరణంతో కళకళాలాడాలని, మొక్కల పట్ల నిరక్ష ్యం వహిస్తే సహించేది లేదని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య వెల్లడించారు.శుక్రవారం అమ్మగూడెం గ్రామంలో అవెన్యూ



ప్లాంటేషన్ ను ఆయన పరిశీలించారు. మెక్కలకు స్వయంగా ఆయన నీటిని అందించారు. మొక్కల పెంపకం పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం. యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం లక్ష ్యం నెరవేర్చేందుకు బాధ్యతగా పని చేయాలని ఆయన చెప్పారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షి ంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన చెప్పారు. పచ్చటి తివాచీ పరిచినట్లుగా ప్రతీ రహదారికి ఇరువైపులా మొక్కలు పెంచాలని ఆయన అన్నారు. చెట్ల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, పంచాయతీ కార్య దర్శి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీ పై యూత్ కాంగ్రెస్ సంతకాల సేకరణ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:*

ఓట్ చోరీ పై ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమంకు తోడుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లిలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. ఈ సంద ర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని మాట్లాడుతూ దొంగ హామీలు, దొంగ ఓట్లతో గద్దెనెక్కిన నరేంద్ర మోడీ యువతను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీ ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను నిండా ముంచారని ఆయన విమర్శించారు. ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీని ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. నరేంద్ర మోడీ, ఎన్నికల సంఘం కమ్మకై దేశ ప్రజల ఓట్లను దొంగిలించారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, నాయకులు మర్రి శివ. కడియాల నరేష్, కొడిరెక్కల వినోద్, కాసాని సతీష్, గాయత్రి. పిట్టల సాయి, దేశబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్ట్ భూ సేకరణ పనులు పూర్తి చేయాలి





**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పనులు పూర్తి చేయాలి**

**సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతి, పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సెప్టెంబర్19, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నగర అభివృద్ధిలో భాగంగా పార్కులు, హెల్త్ సెంటర్లు త్వరితగతిన పూర్తి

**ప్రజల సౌకర్యానికి నాణ్యతే ముఖ్యం : కమిషనర్**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 19:**

ఈ రోజు ఉదయం మున్సిపల్ కమిషనర్ నగరంలోని 54వ డివిజన్ పరిధిలో నిర్మాణం జరుగుతున్న పార్కును సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. పార్కు ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యకర వాతావరణం అందించేలా ఉండాలని సూచించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఇంటర్ కనెక్టెడ్ పాత్‌వే, సుందరీకరణ పనులు నాణ్యతతో సాగాలని అధికారులను ఆదేశించారు. పచ్చదనం పెంపొందించడానికి మొక్కలు నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. రాబోయే దీపావళి పండుగకు ముందే ఈ పార్కు పూర్తి కావాలని, డ్రైనేజీ నదుపాయాలు సమగ్రంగా ఉండేలా చూడాలని సూచనలు జారీ చేశారు. తదనంతరం కమిషనర్ ఖానాపురంలో నిర్మాణం జరుగుతున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (గిజిబిడి) భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని వసతులు సమకూర్చాలని సూచించారు. నగర ప్రజల సౌకర్యార్థం పార్కులు, ఆరోగ్య కేంద్రాలు, మౌలిక వసతుల నిర్మాణంలో ఎటువంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలనీ, పనులను నిరంతర పర్యవేక్షణతో వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ అధికారులకు స్పష్టం చేశారు.

# ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

శిక్షల శాతం మరింత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలని పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. శుక్రవారం ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నేరాల నియంత్రణ, కేసు దర్యాప్తులు, ప్రజా భద్రత కోసం అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలకు సంబంధించిన కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అక్రమ రవాణా, దందాలు, అసాంఘిక కార్యకాలాపాలపై కఠినంగా వ్యవహరించాలి ఆదేశించారు. నేరాల నియంత్రణలో మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మనసులు చూరగొనాలని అన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను అనుసరించాలంటూ దాని ప్రాధాన్యాన్ని వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లు పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు డివిజన్ పోలీస్ అధికారులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారుల పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శిం చి, పనితీరును సమీక్షించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని, అదేవిధంగా, నేర పరిశోధనలు మరియు అరెస్టులలో సహాయపడే సిసిటివి కెమెరాలతో సహా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణిని ఎదుర్కోవడానికి, అవగాహన మరియు నివారణను పటిష్టమైన సాంకేతిక చర్యలను అమలు చేయాలని అధికారులను కోరారు. విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, పెట్రోలింగ్‌ను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనం మరియు నేర కార్యకలాపాలకు బలైపోకుండా నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా సెక్టర్ పోలీస్ ఆఫీసర్లు ముందస్తు సమాచారం, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజా భద్రతను పెంపొందించే ప్రయత్నంలో, చోరీ కేసుల్లో నిందుతులను అరెస్టు చేయడం, అలవాటు పడిన నేరస్థులను ట్రాక్ చేయడం మరియు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు అందించే యూరియా పంపిణీ సమయంలో సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ స్వామి, మురళి, ఎస్సై లు పాల్గొన్నారు.



## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన సీఈఓ**

**ఖమ్మం, సెప్టెంబర్19, ప్రభాతవార్త**




ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీసిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, డి.టి. అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాలతోనే కార్మికుల సమస్యలను పరిష్కరించుకుందాం



*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)*

ఐక్య ఉద్యమాలతోనే కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని, ఐక్యంగా భవిష్యత్తు ఉద్యమాలను నిర్వహించి అమలుకు నోచుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌కోటం రాజు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభ చౌటుప్పల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్మిక జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన మహాసభల్లో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులు పని సమయాల్లో మరణించినా, సహజ మరణాలతో పాటు పూర్తి అంగవైకల్యం వంటి సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. భవన నిర్మాణ రంగం సంక్షోభంలోకి నెట్టవడుతుందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ క్లైములను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి మల్లేశం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోరిగె స్వాములు, ఎండి.పాషా, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, కూరెళ్ల నర్సింహా, చీమకుర్తి శ్రీరాములు, గుణమోని రాములు, కల్వకుంట్ల శివ, కోట సంధ్యారాణి, ఆర్.మల్లేశం, రామచంద్రం, కృష్ణ, మారయ్య, జాంగీర్, నర్సింహా, సైతులు, భిక్షపతి తదితరులున్నారు.

## ముత్యాలమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం



*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్‌లోని మార్కండేయ నగర్‌లోని ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈశాన్య ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి చరిత్రను తెలియపర్చుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ నెల 22న దుర్గా ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకింది అంజయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఎరుకల బీమయ్య, ఎర్రసాని సతీష్‌కుమార్, ఎరుకల నరేష్, చింతకింది శేఖర్, ఊడుగు మల్లేశం, పల్లం ఉత్తరయ్య, పాశం రామాంజనేయులు, పాలకుర్ల స్వామి, ముత్యాల మోహన్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, ఎల్లంకి పాండు, ఎరుకల మల్లేశం, తోర్పునూరి మల్లేశం, ఊడుగు వెంకటేశం, ఎల్లంకి పాండు, మారుపాకల నరేష్, నాగరాజు, పల్లం సత్యం, లోకమోని మల్లేశం, సుర్వి రాములు, భరత్‌కుమార్, నర్సింహాచారి, అనంతుల నర్సింహా, ఎరుకల రాములు, రాజాపేట శ్రీశైలం, వెంకటేశం, ఆవుల అండాలు, బాలమణి, మారుపాకల యాదమ్మ, కేతమ్మ, శాలివాహన సంఘం అధ్యక్షులు సిలివేరు వెంకటేశం తదితరులున్నారు.

## కామేపల్లి కేజీబీవీలో బతుకమ్మ సంబరాలు



*కామేపల్లి, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త) :*

కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. దసరా సెలవులను పురస్కరించుకొని ముందస్తుగా ఆ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు బతుకమ్మ సంబరాలను కోలాహలంగా పండుగ వాతావరణం లో జరుపుకున్నారు.ప్రకృతి పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో నృత్యాలు చేసి ఆనందాన్ని పంచుకున్నారు.తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పే రీతిలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.

## మేకలతండా ఆశ్రమ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*కారేపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని:మేకలతండా బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం



బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు, మహిళా బోధనా సిబ్బంది కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ వేడుక జరుపుకున్నారు. పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని తెలిపారు.వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరమణ, డిప్యూటీ వార్డెన్ ఇస్లావత్ హచ్యా నాయక్, సూర్య, కనకదుర్గ,ప్రమీల, భవాని, కళ్యాణి,నీరజ,మానస,ద్రౌపతి,నాగమణి, భవాని, మోహన్, సక్రం, బాలు, భీమ,చంద్రయ్య, శ్రీరామ్, భాస్కర్ రావు ,తులసీ దాస్, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)*

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ నమ్ముదకుమార్ అన్నారు. డి.నాగారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవా ఆధ్వర్యంలో లయన్ సిలివేరు మంగయ్య దాతృత్వంతో సమకూర్చిన టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తిరందాసు జగన్, ఎంఈఓ గురువారావు, మాజీ సర్పంచు కళ్లెం శ్రీని వాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి నర్సింహారెడ్డి, మహ్మద్ పాషా, కానుల వెంకటేశం, వేముల నర్సింహా, బోల్లోజు రాజు, చింతల ప్రభా కర్‌రెడ్డి, సిలివేరు శివ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)*

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని చిమిర్యాల గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం సందర్శించి పరిశీలించారు. స్వచ్ఛతా ఈ సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలల విద్యార్థులతో పాటు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ ప్రమోద్‌కుమార్, ఎంపిఓ నర్సింహారావు, పిఆర్ఎఈ జానయ్య, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త)*

గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెనియర్ ఆఫ్ ఇండియా పాటుపడుతుందని ఆలీఫ్ సెక్రటరీ పద్మజ ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఒకరోజు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, మాధవి, భరత్‌రెడ్డి, గజం గోవర్ధన్, గజం సత్యనారాయణ, గజం సత్యం తదితరులున్నారు.

## సోషల్ మీడియా నందు ఇతరుల గురించి తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

*సూర్యాపేట, సెప్టెంబర్19, (ప్రభాతవార్త):*

సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ పెట్టి మనోభావాలు కించపరిచారు అని వచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము అన్నారు.సోషల్ మీడియా నందు ఇతరుల గురించి తప్పుడు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవు అని సూర్యాపేట రూరల్ ది. రాజశేఖర్ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ పెట్టి మనోభావాలు కించపరిచారు అని వచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశాము అన్నారు. ఇతరుల మనోభావాలు కించపరిచేలా ఫేస్బుక్ వాట్సప్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ఇలాంటి సోషల్ మీడియా నందు అనుచిత పోస్టులు పెడితే అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇతరులస్వేచ్ఛనుమనోభావాలను కించపరిస్తే అవి చట్టరీత్యా నేరమని అన్నారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలని ఎవరు కూడా ఇలాంటి వాటివల్ల ఇబ్బందులు పడవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు సామరస్యంగా ఉండాలని ఎలాంటి విభేదాలకు పోకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపినారు.

## అవార్డు బాధ్యతను మరింత పెంచుతుంది



*పెన్ పహాడ్, సెప్టెంబర్ 19 ( ప్రభాత వార్త )*

అవార్డు అనేది బాధ్యతలను మరింత పెంచుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జానయ్య, మండల తహసిల్దార్ ధారావత్ లాలునాయక్ పేర్కొన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షత సన్మానం జరిగింది. ఎంపీడీవో ఎ జానయ్య, తహసిల్దార్ ధారావత్ లాలూ నాయక్ పాల్గొన్నారు. మండలంలో 17 మంది ఉపాధ్యాయులు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనారు. వారు కృష్ణ ప్రసాద్ జడ్.పి.హెచ్.ఎస్ పెన్ పహాడ్ , రాజేశ్వరి జడ్.పి.హెచ్.ఎస్ అనంతరం, భాస్కర్ రావు జడ్పీహెచ్ఎస్ అనాజీపురం, లింగయ్య జడ్.పి.హెచ్.ఎస్ గాజుల మల్కాపురం, ఎస్ కే మంజూర్ జడ్.పి.హెచ్.ఎస్ లింగాల, వీరారెడ్డి మోడల్ స్కూల్, సునీత కేజీబీవీ, చంద్రకళ పిఎస్ మాచారం, భద్రారెడ్డి పిఎస్ దుబ్బ తండ, మహేశ్వరి యుపిఎస్ చెట్ల ముకుందపురం, శ్రీనివాస్ రెడ్డి పిఎస్ లింగాల, యాదగిరి పిఎస్ గూడెపుకుంట తండా, శోభన్ బాబు పిఎస్ భాగ్య తండా, త్రివేద పిఎస్ దుబ్బ తండ, లక్ష్మీ నారాయణ పిఎస్ జంగంబడిగా, ఇటికాల నగేష్ పిఎస్ దుపహాడ్, పి వాణి పిఎస్ ధూపహాడ్‌మండలఅధికారులు, వివిధ ఉపాధ్యా య సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో జాతీ య ఉత్తమ ఉపాధ్యాయురాలు మారం పవిత్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీపాది ఉపేందర్,పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, జిహెచ్ఎం ఎండి జమాల్ షరీఫ్, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు సంధ్యాల వినోద్ కుమార్, పిఆర్టియు ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఆనంద్ భాస్కర్, భూక్య సక్రు, సైదా బాబు

